ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily https://www.eenaatitelugodu.com


సంపుటి-1 సంచిక - 163 శుక్రవారం 13 మార్చి 2026 పేజీలు -8 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

## పేద, కౌలు రైతుల భవిష్యత్తుపై

# అనిశ్చితి



- కార్పొరేట్లకు అప్పగించే దిశగా చట్టాలు....?
- వ్యవసాయ సంక్షోభం తగ్గని పరిస్థితి ● స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో రైతుల పాత్రపైసందేహాలు
- వ్యవసాయ భూములపై కొత్త ఆలోచనల చర్చ ● నీటి విధానం రైతులకు భారమా...?
- విత్తన చట్టం 2025పై ఆందోళనలు ● విద్యుత్ సవరణ చట్టం ప్రభావం...
- ప్రకృతి విపత్తుల చట్టంలో మార్పులపై విమర్శలు ● కౌలు రైతుల హక్కులపై నిర్లక్ష్యం..

**అమరావతి (తెలుగోడు), మార్చి 12 :**

పేద రైతు, కౌలు రైతును కేంద్రంగా కొనసాగుతున్న సంప్రదాయ వ్యవసాయ వ్యవస్థను క్రమంగా కార్పొరేట్ సంస్థల ఆధీనంలోకి తీసుకువెళ్లే విధంగా చట్టాలు, విధానాలు రూపుదిద్దుకుంటున్నాయనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. వ్యవసాయ రంగం ఇప్పటికే సంక్షోభంలో ఉన్న సమయంలో యువ రైతుల ఆత్మహత్యలు తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తున్న అంశంగా నిలుస్తోంది. రైతుల సమస్యలకు కారణాలేమిటి, వాటికి శాశ్వత పరిష్కారాలు ఏమిటి అన్న దానిపై సమగ్ర దృష్టి పెట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన డిజిటల్ వ్యవసాయ మిషన్ పత్రంలో ప్రస్తావించిన కొన్ని అంశాలు కూడా చర్చకు దారితీస్తున్నాయి. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాధించే సమయానికి వ్యవసాయ రంగంపై ఆధారపడే జనాభా 60 శాతం నుండి 10 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ భూముల్లో కూడా 30 శాతం మాత్రమే అవసరమవుతుందని, మిగిలిన భూముల అవసరం తగ్గిపోతుందని సూచనలు ఉండటం గమనార్హం. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ భూములు ఇతర అవసరాలకు మారే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వ్యవసాయ రంగంలో మిగిలిపోయే జనాభాలో పెద్ద భాగాన్ని పట్టణాలకు తరలించి ఇతర రంగాల్లో తక్కువ వేతన కార్మికులుగా వినియోగించే విధానాలు అమలయ్యే ప్రమాదం ఉందని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సుమారు 100 లక్షల ఎకరాల భూమిని అమ్మకానికి సిద్ధం చేస్తోందన్న సమాచారం కూడా రైతు వర్గాల్లో ఆందోళనకు కారణమవుతోంది .నూతన నీటి విధానం ప్రకారం కాలువలు, పొలాల వద్ద నీటి మీటర్లు ఏర్పాటు చట్టం 2025 ప్రకారం 2లో

## విలువలు విశ్వసనీయతే

# వైసీపీ బలం

- పదహారో వసంతంలోకి అడుగుపెట్టిన వైఎస్సార్సీపీ
- తాడేపల్లి కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన జగన్
- అభిమాని కాలర్ ఎగరేసేలా పార్టీ ఉంటుందని వ్యాఖ్య



**తాడేపల్లి (తెలుగోడు),మార్చి 12 :**

విలువలు, విశ్వసనీయతే వైఎస్సార్సీపీకి అసలైన బలమని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అభిమాని కాలర్ ఎగరేసేలా పార్టీ నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ఆవిర్భవించి పదిహేను సంవత్సరాలు పూర్తిచేసుకుని పదహారు వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం తాడేపల్లి పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగన్ పార్టీ జెండాను ఆవిష్కరించగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం ప్రసంగించిన జగన్ పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిణామాలను గుర్తు చేశారు. 2011 మార్చి 12న వైఎస్సార్సీపీ ఆవిర్భవించిందని, ఆ పార్టీ పుట్టుకతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మార్పు కనిపించిందని తెలిపారు. నల్లకాల్వలో ఇచ్చిన మాటే పార్టీ ఆవిర్భావానికి కారణమైందని పేర్కొన్నారు. ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దిశను మార్చిందని ఆయన అన్నారు. వైఎస్సార్సీపీ కోట్లాది మంది (మిగతా 2లో)

# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే




- అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం..
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం..
- పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి..

# కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

- తృటిలో తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి
- తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు



**జమ్ము (తెలుగోడు),మార్చి 12 :**

జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమవడంతో.. ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. 20 ఏళ్లుగా తాను ఫరూక్‌ను చంపాలనుకుంటున్నానని నిందితుడు (మిగతా 2లో)

# గ్యాస్ బుకింగ్ సర్వర్ల డౌన్

- పనిచేయని వాట్సాప్ బుకింగ్స్..
- ఆందోళనలలో వినియోగదారులు...



**అమరావతి (తెలుగోడు),మార్చి 12 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్యాస్ సంక్షోభం ముదురుతోంది. ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్ అవుతున్నాయని ఆయిల్ కంపెనీల నిర్వాహకులు చెబుతున్నారు. ఇండేన్ గ్యాస్ ఐవీఆర్ఎస్, వాట్సాప్ లు బుకింగ్ పని చేయడం లేదు. అప్పుడప్పుడు భారత్, హెచ్‌పి గ్యాస్ ఐవీఆర్ఎస్, వాట్సాప్ బుకింగ్‌లు పని చేయట్లేదు. దీనితో గ్యాస్ డీలర్లు వద్దకు వినియోగదారులు పరుగులు తీస్తున్నారు. ఏపీలో కోటి 55 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. బ్యాక్ లాగ్ తగ్గించుకునేందుకు ఆయిల్ (మిగతా 2లో)

## భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని

# నీటిని వినియోగించాలి

- రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చే యత్నం..
- జగన్ హయాంలో పెట్టుబడిదారుల పరార్..
- జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు..
- సంపద సృష్టిస్తేనే మెరుగైన సమాజం సాధ్యం..
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దూసుకుపోదాం..
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు..



**అమరావతి (తెలుగోడు), మార్చి 12 :**

నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్- సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య- నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా (మిగతా 2లో)

## మన విదేశాంగ విధానం అమెరికాకు తాకట్టు

# చమురు కొనుగోలుపై అమెరికా పెత్తనమేంటి

- ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో దొరకడంతోనే అమెరికాకు దాసోహం..
- లోక్‌సభలో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు...



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), మార్చి 12 :**

భారత విదేశాంగ విధానన్ని మోడీ అమెరికాకు తకట్టు పెట్టారని విపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రష్యా నుంచి చమురు దిగుమతులకు అమెరికా అడ్డంకులేంటని ప్రశ్నించారు. మనం చమురు ఎక్కడ కొనాలో అమెరికా నిర్ణయిస్తుందంటే మన విదేశాంగ విధానం తాకట్టు పెట్టినట్లేనని అన్నారు. హర్మూజ్ జలసంధి నుంచి పెద్ద ఎత్తున దిగుమతులు జరగాల్సి ఉంది. యుద్ధం కారణంగా దిగుమతులు ఆగిపోయాయి. ఇది ఆరంభం మాత్రమే. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది. మనం ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తోంది. రష్యా నుంచి చమురు కొనాలో..?వద్దో..? మనకు మనం నిర్ణయించుకోవాలి. రష్యా నుంచి చమురు కొనుగోలుపై అమెరికా జోక్యం ఎందుకు..? భారత్ వంటి పెద్ద దేశానికి మరోదేశం అనుమతి ఎందుకు..? ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆలోచించాను. నా ప్రశ్నకు సమాధానం ఎప్‌స్టీన్ ఫైల్స్ రూపంలో దొరికింది. ఎప్‌స్టీన్ ఫైల్ల ప్రభావం ఎల్‌పీజీ దిగుమతులపై పడినట్లు ఉంది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలను పెట్రోలియం మంత్రే అంగీకరించారని రాహుల్ వ్యాఖ్యలు చేశారు. ఇవి దుమారం రేపాయి. దీంతో స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. నోటీసు ఇచ్చిన అంశంపైనే మాట్లాడాలని సూచించారు. సభ్యుల ఇష్టాఇష్టాల మేరకు సభ నడవదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. ఎప్‌స్టీన్ అంటూ లోక్‌సభలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఆ గందరగోళం మధ్యే మంత్రి మాట్లాడారు. ఇరాన్, అమెరికా - ఇజ్రాయిల్ యుద్ధం (మిగతా 2లో)

## గిరిజనులకు అభివృద్ధి

# అందకుండా చేస్తారా

- పనులను అడ్డుకోవడమేమిటని
- అటవీ అధికారుల తీరుపై మండిపడ్డ బాబు




**అమరావతి (తెలుగోడు),మార్చి 12 :**

ప్రభుత్వం ఆమోదించిన ఇళ్లకు కూడా ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వకపోవడమేంటని అటవీ అధికారులను సిఎం చంద్రబాబు ప్రశ్నించారు. గిరిజనులకు నీరు, రహదారి, విద్యుత్ వంటి కనీస సదుపాయాలు కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. కలెక్టర్ల సమావేశంలో ఫారెస్ట్ అధికారులపై చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. అభయారణ్యం పేరుతో అభివృద్ధి పనులు ఆపడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక సౌకర్యాలకు కూడా అడ్డంకులు సృష్టించడం తగదని పేర్కొన్నారు. పాపికొండల ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం, బోర్‌వెల్స్‌కు అనుమతులు ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉన్న రహదారిపై గ్రావెల్ లేదా మెటల్ వేయడానికి అభ్యంతరం చెప్పడమేంటనీ (మిగతా 2లో)

## క్యాప్ జెమినీ సీఈవో

# ఐమాన్ ఎజత్‌తో లోకేశ్ భేటీ

- విశాఖలో సంస్థ ఏర్పాటుపై చర్చలు..
- విశాఖ టిడిపి ఆఫీస్‌లో లోకేశ్ ప్రజాదర్బార్



**విశాఖపట్నం(తెలుగోడు),మార్చి 12 :**

క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవో ఐమాన్ ఎజత్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో క్యాప్ జెమినీ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటికే మధురవాడ ఐటీ పార్కుల్ హిల్-1పై 20 ఎకరాల భూమిని ఈ సంస్థ కోసం పరిశీలించారు. అడివివరం, ఆనందపురం పరిధిలో రెండు చోట్ల సంస్థ ప్రతినిధులు భూములను పరిశీలించారు. తాత్కాలిక కార్యకలాపాలకు సెంట్రల్ పార్కు సమీపంలో ఓ ప్రైవేటు భవనాన్ని ఎంపిక చేశారు. అలాగే విశాఖ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఐటి సంస్థలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నామని అన్నారు. ఇకపోతే మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం జిల్లాలో గురువారం పర్యటించారు. విపలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)

## అధికారుల కృషితోనే ఎపి జెన్కో

# రికార్డు విద్యుత్ ఉత్పత్తి

- మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి
- అధికారుల కృషిని అభినందించిన మంత్రి



**విశాఖపట్నం(తెలుగోడు),మార్చి 12 :**

విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్కో జీవితకాల రికార్డు సృష్టించిందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్, ఇంధన శాఖల మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. 6101 మెగావాట్లతో జీవితకాల రికార్డు స్థాయిలో ఏపీ జెన్కో ఉత్పత్తి సాధించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తిపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారుల నిరంతర కృషి వల్లనే ఇది సాధ్యమయ్యిందన్నారు. సీఎం చంద్రబాబు సలహాలు, సూచనలతోనే ఈ రికార్డు సాధ్యమైందని ఉద్ఘాటించారు. ఇంజినీర్లు, అధికారుల అంకితభావం, నైపుణ్యం, కృషితోనే ఈ రికార్డు నమోదైందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వేసవి విద్యుత్ డిమాండ్ అందుకునేందుకు అధిక స్థాయిలో (మిగతా 2లో)

# నీటిని వినియోగించాలి



(మొదటి పేజీ (తరువాయి)

మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వృథాయేనని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. వివిధ పథకాల లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ పథకాల పారదర్శకతతో అమలుకు, ఓనర్‌షిప్ తీసుకునేందుకు సంక్షేమ లేఖలు ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్టే... పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారులకు ప్రతి నెలా ఏం లబ్ధి కలిగిందో తెలియజేయాలని సూచించారు. ఏ కుటుంబానికి ఏం లబ్ధి కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటివి లబ్ధిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్ధిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలు మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయంబర్స్ చేసిందని వివరించారు. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవలను వినియోగించుకుని పీ4తో సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నక్యాంటీన్ల ద్వారా 7.5 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగామని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీ, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేస్తున్నామని అన్నారు. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని తెలిపారు. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలందరికీ అందించడమే లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతీ ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తామని... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సాలిడ్, లిక్విడ్ మేనేజ్‌మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని ఆదేశించారు. తడి వ్యర్థాలను కంపోస్టు తయారీ చేసేందుకు మళ్లించాలని సూచించారు. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టుతో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలని సూచించారు. వీబీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారని అన్నారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదని... దీనికి అనుగుణంగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

**హర్మూజ్ జలసంధి నుంచి భారత్‌కు చమురు నౌక...క్షేమంగా ముంబై తీరం చేరుకున్నషెన్‌లాంగ్**
**ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక**

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), మార్చి 12 :** పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్ట్‌కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం. హర్మూజ్ అంతరాయాలతో భారత్‌లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్‌లాంగ్ విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మూజ్‌నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మూజ్ ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్‌లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది. నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ , ట్రాన్స్‌పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం అడుగడుగునా ప్రమాదకరంగా మారిన హర్మూజ్‌లో గుర్తింపు తెలియకుండా సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు. జలసంధిని దాటి ఇండియా దిశగా ప్రయాణిస్తున్నప్పుడు.. అంటే ఒకరోజు తర్వాత మళ్లీ ట్రాకింగ్ సిస్టమ్స్‌లో ఈ షిప్ కనిపించింది. సంక్షోభ సమయాల్లో ప్రత్యర్థులకు చిక్కకుండా ఉండేందుకు అసాధారణ పరిస్థితుల్లో షిప్పింగ్ కంపెనీలు ఈ టెక్నిక్‌ను వాడుతుంటాయి. దీనిని గోయింగ్ డార్క్ గా చెప్తుంటారు. అంతర్జాతీయ సముద్రయాన నిబంధనల ప్రకారం.. భద్రత, రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఏఐఎస్‌ను ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంచాలి. ఇక, ఇప్పుడు ముంబయికు షెన్‌లాంగ్.. 1,35,335 మెట్రిక్ టన్నుల చమురును మోసుకొచ్చింది. గ్రీస్‌లోని డైనకామ్ ట్యాంకర్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఈ నౌక కార్యకలాపాలు చూస్తోంది. 29 మంది సిబ్బందిలో భారతీయులతో సహా పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ జాతీయులు ఉన్నారు. కెప్టెన్ సుక్షాంత్ సింగ్ సింధు భారతీయుడే కావడం విశేషం.

# డిఫెన్స్ రంగంలో సరికొత్త అధ్యాయం

**జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు..శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్**
**తొలిదశలో 45కోట్ల పెట్టుబడులు..750మందికి ఉపాధి**
**ప్రాజెక్టుకు శంకుస్థాపనపై మంత్రి నారాయణ హర్షం**

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), మార్చి 12 :** ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు రక్షణ , తయారీ రంగాల్లోనూ ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో నెల్లూరు జిల్లాలో ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న అటానమస్ మారిటైం షిప్ యార్డుకు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైం షిప్ యార్డు కావడం విశేషం. ఈ ప్రాజెక్టు ద్వారా రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక నౌకల నిర్మాణం ఇక్కడ జరగనుంది. సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీంతో స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ది జరుగుతుందని చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైమ్ షిప్‌యార్డును సాగర్ డిఫెన్స్ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 750 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ సంస్థ.. అన్‌మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికల్స్ రంగంలోనూ పనిచేస్తోంది. ఇప్పటికే దేశ నౌకాదళం, ఐడెక్స్ (ఐడీఈఎక్స్), ఇతర భద్రతా సంస్థలతో పని చేస్తోంది. ఇక్కడ ఇంటెలిజెన్స్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో ఆధునిక నౌకా దళ కార్యకలాపాలకు ఈ షిప్‌యార్డు కీలకం కానుంది. మానవరహిత నౌకలు , అత్యాధునిక సాంకేతికతతో కూడిన యుద్ధ నౌకల తయారీకి ఈ కేంద్రం చిరునామాగా మారబోతోంది. ఏపీని కేవలం ఐటీ రంగంలోనే కాకుండా.. తయారీ, రక్షణ రంగాల్లో కూడా దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి.. ప్రపంచ స్థాయి నౌకల తయారీని ఇక్కడి నుంచే ప్రారంభించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. జువ్వలదిన్నె పోర్ట్ ఆధారంగా ఈ ప్రాంతం రానున్న రోజుల్లో భారీ పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందనుంది. నెల్లూరు జిల్లాలో సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేయడం గర్వకారణమని మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే మొదటి కేంద్రంగా రూపుదిద్దుకోబోతున్న ఈ ప్రాజెక్టు భారతదేశ స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుందని పేర్కొన్నారు. గురువారం నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు సముద్ర సాంకేతికతలో నూతన ఆవిష్కరణలకు దారి తీస్తూ, మత్స్యకార రంగం, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఊతమివ్వనుందని తెలిపారు.

# పేద, కౌలు రైతుల భవిష్యత్తుపై అనిశ్చితి

(మొదటి పేజీ (తరువాయి)

విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరణ వైపు తీసుకువెళ్లే ప్రయత్నం జరుగుతోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఐదు సంవత్సరాల్లో క్రాస్ సబ్సిడీని పూర్తిగా రద్దు చేయాలనే ప్రతిపాదన చిన్న రైతులకు పెద్ద దెబ్బ అవుతుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాల్లో పంపుసెట్లు, లిఫ్ట్ సాగు ఆధారంగా వ్యవసాయం చేస్తున్న రైతులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు. ఎరువుల విధానం 2025 ప్రకారం ఎరువుల ధరలు, సరఫరాపై ప్రభుత్వ నియంత్రణ తగ్గించబడినట్టు విమర్శలు ఉన్నాయి. రైతులకు సకాలంలో ఎరువులు అందకపోయినా, నాణ్యత సమస్యలు వచ్చినా, ధరల్లో తేడాలు ఉన్నా ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తగ్గే పరిస్థితి ఏర్పడుతుందని అంటున్నారు. ఇదే సమయంలో నానో లిక్విడ్ యూరియాను ప్రవేశపెట్టడం కూడా చర్చకు దారితీసింది. ఇందులో నత్రజని శాతం సంప్రదాయ యూరియాతో పోలిస్తే గణనీయంగా తక్కువగా ఉండటంపై నిపుణులుప్రశ్నలు లేవనెత్తుతున్నారు. యూరియాపై ప్రభుత్వ సబ్సిడీ మొత్తాన్ని క్రమంగా తగ్గించి నగదు బదిలీవిధానం అమలు చేయాలని కేంద్రం రాష్ట్రాలను కోరుతున్నట్టు సమాచారం. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించే రాష్ట్రాలకు బస్తాకు సబ్సిడీ ఇవ్వాలని ప్రకటించడం కూడా ఈ విధానంలో భాగంగా కనిపిస్తోంది.ప్రకృతి విపత్తుల చట్టంలో చేసిన మార్పులు కూడా రైతు వర్గాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో విపత్తుల వల్ల పంటలు కోల్పోయిన రైతులకు రుణాల వాయిదా, పంట రుణాల రీషెడ్యూల్ వంటి సౌకర్యాలు కల్పించే నిబంధనల్లో మార్పులు చేసినట్టు విమర్శలు ఉన్నాయి. దీంతో ప్రకృతి విపత్తుల సమయంలో రైతులకు లభించే భరోసా తగ్గిపోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇరవై నెలల వ్యవధిలో వ్యవసాయ రంగానికి సంబంధించి అనేక చట్టాలు అమలులోకి వచ్చినప్పటికీ, వ్యవసాయానికి గుండెకాయలుగా ఉన్న కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు నేరుగా అందేలా ప్రత్యేక చట్టం తీసుకురాకపోవడం తీవ్ర నిరాశకు కారణమవుతోంది. రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు ఈ అంశాన్ని అత్యంత కీలకంగా భావిస్తూ ప్రభుత్వాలు రైతు కేంద్రిత విధానాలపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

**అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం..**
**ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం..**
**పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు**
**రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి..**



**టెహ్రాన్ (తెలుగోడు), మార్చి 12 :** ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

# ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

(మొదటి పేజీ (తరువాయి)

పోలీసులతో పేర్కొన్నాడు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరీ కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్‌పై పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అక్కడ ఉన్నవారు వెంటనే అతడిని పట్టుకొని చితకబాదారు. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిందితుడు జమ్మూకి చెందిన 63 ఏళ్ల కమల్‌సింగ్ జమ్వాల్‌గా పోలీసులు గుర్తించారు. జమ్మూలో దుకాణాలు నడుపుతోన్న కమల్ విచారణ సమయంలో కీలక విషయాలు వెల్లడించాడు. గత 20 ఏళ్లుగా తాను ఫరూక్ అబ్దుల్లాను చంపాలనుకుంటున్నానని పేర్కొన్నాడు. ఇది తన వ్యక్తిగత అజెండాగా వెల్లడించాడు. కాల్పులకు ఉపయోగించిన తుపాకీకి లైసెన్స్ ఉన్నట్లు తెలిపాడు. ఘటన సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. తుపాకీని స్వాధీనం చేసుకున్నామని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తన తండ్రిపై జరిగిన హత్యాయత్నంపై జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. లోడ్ చేసిన తుపాకీతో తన తండ్రిని ఓ వ్యక్తి కాల్చేందుకు ప్రయత్నించాడని పేర్కొన్నారు. అయితే, భద్రతా సిబ్బంది అప్రమత్తతతో అది విఫలమైందన్నారు. ఫరూక్‌కు జెడ్ ప్లస్ భద్రత ఉన్న విషయాన్ని ఒమర్ ప్రస్తావించారు. ఇంత భద్రత ఉన్నా.. నిందితుడు అంత దగ్గరగా ఎలా రాగలిగాడని ప్రశ్నించారు. ఇక, భద్రతా వైఫల్యం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుందని ఉప ముఖ్యమంత్రి ఛౌదరి పేర్కొన్నారు.

# విలువలు, విశ్వసనీయతే వైసీపీ బలం

(మొదటి పేజీ (తరువాయి)

ప్రజల పార్టీ అని, మొదటి నుంచి ప్రజలనే, దేవుడినే నమ్ముకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. విలువలు, విశ్వసనీయతకు ఎప్పటికీ కట్టుబడి ఉంటామని, పార్టీని అభిమానించే ప్రతి కార్యకర్త గర్వపడేలా నిలబెడతామని తెలిపారు. తమపై చూపుతున్న ప్రేమాభిమానాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మహానేత వైఎస్ నాయకత్వం, ఆయన ఆలోచనలే వైఎస్సార్సీపీకి పునాది అని జగన్ వివరించారు. వరుస ఓటములతో నిరుత్సాహానికి గురైన కాంగ్రెస్‌కు ప్రజా ప్రస్థానం పాదయాత్ర ద్వారా నూతనోత్సాహం నింపి 2004 ఎన్నికల్లో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడు వైఎస్ అని గుర్తుచేశారు. 2004 మే 14న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వైఎస్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని చెప్పారు. ప్రజల విశ్వాసంతో 2009 ఎన్నికల్లో మరోసారి అధికారాన్ని కట్టబెట్టారని పేర్కొన్నారు.2009 మే 20న రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలానికే అదే ఏడాది సెప్టెంబరు 2న హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ మరణించారని జగన్ గుర్తు చేశారు. ఆ విషాద వార్తను తట్టుకోలేక అనేక మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఆ కుటుంబాలను పరామర్శించేందుకు ఓదార్పు యాత్ర చేపడతానని నల్లకాలువ వద్ద జరిగిన సంస్మరణ సభలో ప్రకటించానని చెప్పారు. ఆ మాటకు కట్టుబడి 2010 ఏప్రిల్ 9న పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఓదార్పు యాత్ర ప్రారంభించానని వివరించారు.



ఆ యాత్రను ఆపేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశించిందని, రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని భావించి తన తల్లి విజయమ్మతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. పులివెందుల శాసనసభ స్థానానికి, కడప లోక్సభ స్థానానికి రాజీనామా చేసి కొత్త రాజకీయ ప్రయాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. వైఎస్ ఆశయ సాధనే లక్ష్యంగా 2011 మార్చి 11న వైఎస్సార్సీపీ పేరును ప్రకటించామని, మరుసటి రోజే వైఎస్ సమాధి వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి పార్టీ స్థాపనను ప్రకటించామని తెలిపారు.ప్రజల ఆశయాలను నెరవేర్చడమే వైఎస్సార్సీపీ లక్ష్యమని జగన్ పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ప్రజల అండదండలతో ముందుకు సాగుతున్నామని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా కృషి కొనసాగిస్తామని అన్నారు.

# గిరిజనులకు అభివృద్ధి అందకుండా చేస్తారా..

(మొదటి పేజీ (తరువాయి)

సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. అధికారుల వ్యవహర శైలిపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయంటూ హెచ్చరించారు. అధికారులు ఇప్పటికైనా మారాలని అన్నారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు లేదా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తెలియజేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు కలెక్టర్, డీఎఫ్‌వో కలిసి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుకుం జారీ చేశారు. అభివృద్ధి పనులు ఆగిపోకుండా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ఐమాన్ ఎజత్‌తో లోకేష్ భేటీ

(మొదటి పేజీ (తరువాయి)

విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 83వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. లోకేశ్ దృష్టికి ప్రజలు పలు సమస్యలను తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.

# ఏపి జెన్‌కో రికార్డు ఉత్పత్తి

(మొదటి పేజీ (తరువాయి)

విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించడం కీలకమని చెప్పుకొచ్చారు. గృహ, పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు నిరంతరాయ విద్యుత్ సరఫరాయే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భవిష్యత్తు విద్యుత్ డిమాండ్‌ను అందుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి విద్యుత్ కొనుగోలు చేసేందుకు వైసీపీ హయాంలో ఏపీ జెన్కోని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో అడ్డగోలుగా తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం వేశారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ట్రూ డౌన్ చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

# గ్యాస్ బుకింగ్ సర్వర్లు డౌన్

(మొదటి పేజీ (తరువాయి)

కంపెనీలు ఇలా చేస్తున్నాయని వినియోగదారులు తెలిపారు. వినియోగదారుల మొబైల్‌కు ఓటీపీ వస్తేనే డెలివరీ ఇవ్వాలని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లపై ఆయా కంపెనీలు ఆంక్షలు విధించాయి. గ్యాస్ దుర్వినియోగం గాకుండా వినియోగదారుల మొబైల్ నుంచి ఓటీపీ తీసుకుంటున్నామని ఆయిల్ కంపెనీల అధికారులు చెబుతున్నారు. రోజు వారి బుకింగ్‌ల కంటే ఒక్కరోజే మూడు రెట్లు అధికంగా బుకింగ్‌లు జరిగాయని ప్రభుత్వ అధికారులు తెలిపారు. గృహ అవసరాలకు ఎలాంటి గ్యాస్ కొరత లేదని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ప్యానిక్ బుకింగ్‌తోనే ఈ సమస్య వస్తోందని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలోనే కమర్షియల్ సిలెండర్ల సరఫరాను సగానికి పైగా ఆయిల్ కంపెనీలు తగ్గించాయి. హాస్టల్స్, ఆస్పత్రుల వంటి అత్యవసర సర్వీసులకే ఇవ్వాలని ఆయిల్ కంపెనీలు ఆదేశాలు జారీ చేశాయి. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను తాము అమలు చేస్తున్నామని కంపెనీలు చెబుతున్నాయి.


# చమురు కొనుగోలుపై అమెరికా పెత్తనమేంటి

(మొదటి పేజీ (తరువాయి)

నేపథ్యంలో గ్యాస్ కొరతతో భారతదేశం అల్లాడుతోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుత పరిస్థితికి మోదీ ప్రభుత్వమే కారణమని ఆయన విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతుందన్నారు. అమెరికా - ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు 20 శాతం చమురు హోర్ముజ్ జల సంధి నుంచి వస్తుందని వివరించారు. ప్రస్తుతం ఆ జల సంధిని మూసివేశారని పేర్కొన్నారు. గ్యాస్ కొరత కారణంగా దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు మూతపడ్డాయని చెప్పారు. ఎల్పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. దేశానికి పునాది ఇంధన భద్రత అని అభివర్ణించారు. భారత్ వ్యవహారాలను అమెరికా శాసిస్తోందని మండిపడ్డారు. యూఎస్ అనుమతి లేకుంటే ముడి చమురు కొనుగోలు చేయ్యారా? అంటూ వ్యంగ్యంగా కేంద్రాన్ని నిలదీశారు. భారత్ వంటి పెద్ద దేశానికి మరో దేశం అనుమతి అవసరమా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. పెట్రోలియం మంత్రికి ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే రాహుల్ మైక్‌ను స్పీకర్ ఓం బిర్లా కట్ చేశారు. అంతలో సభలోని హర్దీప్ సింగ్ స్పందిస్తూ.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. హర్దీప్‌సింగ్ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. అంతే కాకుండా ఎప్‌స్టీన్ అంటూ సభలో విపక్ష పార్టీల సభ్యులు బిగ్గరగా నినాదాలు చేశారు. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

# తిరిగి స్పీకర్ స్థానంలో విధులకు ఓంబిర్లా

**తనకు ఎలాంటి భేదభావాలు లేవని ప్రకటన**
**నిబంధనల మేరకే నడచుకున్నానని వెల్లడి**



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), మార్చి 12 :** విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన నేపథ్యంలో గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరిగి స్పీకర్ స్థానంలోకి వచ్చారు. అలాగే ఆయన తన పనితీరుపైనా స్పందించారు. ప్రతి ఎంపీకి లోక్‌సభలో మాట్లాడే అవకాశం కల్పించడానికి తాను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తానని అన్నారు. సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులు కారని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఎంపీల మైక్రోఫోన్లను నియంత్రించాననే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. సభలో ఎవరికీ ప్రత్యేక వెసులుబాట్లు ఉండవు. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు నడుస్తాయి. ప్రధాని, మంత్రులు కూడా ఏవయినా ప్రకటనలు చేయడానికి ముందు సభ నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వాలి. మైక్రోఫోన్లు ఆన్ లేక ఆఫ్ చేయడానికి స్పీకర్ వద్ద ఎలాంటి బటన్ ఉండదు. ఈ విషయం విపక్ష నేతలకు కూడా తెలుసు. మాట్లాడేందుకు అనుమతి ఉన్న సభ్యుడికి మాత్రమే మైక్రోఫోన్ ఆన్ అవుతుంది' అని తనపై విపక్షాలు కొంతకాలంగా చేస్తోన్న విమర్శలకు బిర్లా సమాధానం ఇచ్చారు. రెండ్రోజుల చర్చ అనంతరం బుధవారం సాయంత్రం విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిగింది. మూజువాణి ఓటుతో అది వీగిపోయింది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన భాజపా ఎంపీ నిశికాంత్ దుబెపై చర్యలు చేపట్టకపోవడం వంటి కారణాలతో విపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. తనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం ప్రక్రియ పూర్తయ్యేవరకు సభకు హాజరుకాకూడదని నిర్ణయించుకున్న స్పీకర్ అది వీగిపోగానే మళ్లీ యథావిధిగా తన బాధ్యతలు చేపట్టారు.



ఫయాజ్ బాషాకు కేక్ తినిపిస్తున్న వైకాపా నేతలు

## ఫయాజ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 12 :**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఫయాజ్ బాషా ట్రస్టు అధ్యక్షులు హీరాపురం ఫయాజ్ బాషా ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తన కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి హీరాపురం ఫయాజ్ బాషా భారీ కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి హీరాపురం ఫయాజ్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గత 15 ఏళ్లుగా అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలిచి పోరాటం కొనసాగిస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షుడు షాషావలి, రియాజ్, షఫీ, షబ్బీర్, దాదా, షేక్షా, కుమార్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైకాపా శ్రేణులతో కలసి కేక్ కట్ చేస్తున్న ఫయాజ్ బాషా

## రైల్వే రిక్రూట్ మెంట్ గ్రూప్ -డి -2026 పరీక్షలకు ఉచిత శిక్షణ

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), మార్చి 12 :**
రైల్వే రిక్రూట్ మెంట్ గ్రూప్ -డి -2026 పరీక్షలకు ఉచిత శిక్షణ పరీక్షలకు అర్హులైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన బి.సి, యస్.సి, యస్.టి. అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బి.సీ. స్టడీ సర్కిల్, అనంతపురం సంచాలకులు ఖుష్బూ కొఠారి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 23వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ బి.సీ స్టడీ సర్కిల్‌లో చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతులు 2 నెలల పాటు ఉంటాయని, ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్, స్టడీ మెటీరియల్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. రైల్వే రిక్రూట్ మెంట్ గ్రూప్ - కి ఆన్‌లైన్‌లో అప్లై చేసిన అభ్యర్థులు మాత్రమే ఈ ఉచిత శిక్షణకు అర్హులన్నారు. 100 మంది అభ్యర్థులకు ఇందులో బి.సిలకు 66 శాతం, యస్.సిలకు శాతం, యస్.టిలకు శాతం ప్రకారం సీట్లు కేటాయించామన్నారు. 10వ తరగతిలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక విధానం జరుగుతుందని తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు ఈనెల 25వ తేదీ నుండి ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు దరఖాస్తు చేయు అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు పదవ తరగతి మార్కు లిస్టు, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రం (ఇటీవల జారీచేసిన) (తల్లిదండ్రుల వార్షిక అధాయం రూ.1,00,000 లోపు మాత్రమే), ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఈ నెల 23వ తేదీ లోగా ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, జిల్లా కలెక్టరు కార్యాలయం దగ్గర, పెన్నార్ భవన్ ప్రక్కన, అనంతపురంకార్యాలయంలో మీ దరఖాస్తులు అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్లు 9704204905, 9550250770, 7799995568 నందు సంప్రదించాలన్నారు.



వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి
వైకాపా శ్రేణుల నడుమ కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి..*

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 12 :**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గంలో గురువారం పండుగ వాతావరణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. తాడిపత్రి పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భముగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ రాబర్ట్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ నాయకురాలు రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగూర్ షరీఫ, రేవతి కాశీ మనోజ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వైకాపా శ్రేణుల నడుమ కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

# హనుమాన్ విజయోత్సవ బైక్ ర్యాలీకి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌కు ఆహ్వానం

### జైశ్రీరామ్ భక్త మండలి సభ్యులు ..

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 12 :**
పట్టణంలో జై శ్రీరామ్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న హనుమాన్ జయంతి, హనుమాన్ విజయోత్సవ భారీ బైక్ ర్యాలీకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను గురువారం శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిలకు జై శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చేనమెట్ల రాధాకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్ భక్త మండలి సభ్యులు తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిలను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి, బైక్ ర్యాలీకి ముఖ్య అతిథులుగా విచ్చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ ద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుందని, హనుమాన్ విజయోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో మరియు క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బైక్ ర్యాలీ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతామని నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ధర్మ రక్షణ కోసం, హిందూ ఐక్యత కోసం నిర్వహించే ఈ భారీ బైక్ ర్యాలీలో హనుమంతుని భక్తులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.



ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న జైశ్రీరామ్ భక్త మండలి సభ్యులు

ఈ సందర్భంగా జై శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చేనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 2న సాయంత్రం 3.30 గంటలకు తాడిపత్రి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య, విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విశిష్ట అతిథిగా హాజరుకానున్నట్లు వెల్లడించారు.
హనుమాన్ విజయోత్సవ భారీ బైక్ ర్యాలీ పట్టణంలోని శ్రీ చింతల వెంకట రమణ స్వామి దేవాలయం వద్ద ప్రారంభమై కూరగాయల మార్కెట్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్, సీబీ రోడ్, వాల్మీకి సర్కిల్, టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్, అశోక్ పిల్లర్ సర్కిల్, అభయాంజనేయ స్వామి విగ్రహం, మెయిన్ బజార్, నవరంగ్ టాకీస్ రోడ్, టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్, గాంధీ సర్కిల్, ద్వారకా కాంప్లెక్స్ మీదుగా తిరిగి శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయం గాంధీ కట్ట వరకు కొనసాగనుందని తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు గాంధీ కట్టపై బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ భక్త మండలి సభ్యులు రంగనాథ్ రెడ్డి, గంగాధర్ యాదవ్, కృష్ణమోహన్ రాజు, వేణుగోపాల్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న జైశ్రీరామ్ భక్త మండలి సభ్యులు

## గుత్తిలో ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గుత్తి (తెలుగోడు), మార్చి 12 :**
గుత్తి , గుత్తి ఆర్ఎస్‌లో గురువారం వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భవించి 16వ ఏడాది కావస్తున్న సందర్భంగా గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా ముందు గల వైఎస్ఆర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అందులో భాగంగానే గుత్తి ఆర్ఎస్ లోని చంద్రప్రియ నగర్ సమీపంలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల వైకాపా నాయకులు గంగరాజు పట్టణ కమిటీ అధ్యక్షులు కప్పలకొండ మధుసూదన్ రెడ్డి సీనియర్ నాయకులు యువ నాయకులు మహమ్మద్ షఫీ సి వి రంగారెడ్డి రంగస్వామి కేఎం రంగనాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ వరలక్ష్మి నాయకుడు గురు ప్రసాద్ యాదవ్ కౌన్సిలర్లు నజీర్ , కాజా వరదరాజులు తో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుకుంటున్న వైకాపా నాయకులు కార్యకర్తలు



టీడీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న గుమ్మనూరు ఈశ్వర్

## ఐ టి డి పి సభ్యులతో ఆత్మీయ సమావేశం

*యువనేత గుమ్మనూరు ఈశ్వర్..*

**గుత్తి (తెలుగోడు), మార్చి 12 :**
పట్టణ టిడిపి కార్యాలయంలో గురువారం గుత్తి , పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ నియోజకవర్గం నూతన ఐటీడీపి కమిటీ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా మన కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా మీరందరూ పనిచేయాలని కచ్చితంగా మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా ద్వారా మీ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ ఐటీడీపీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ ఐటీడీపీ సభ్యులు మరియు గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

### లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు .. టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య..

**బెళగుప్ప (తెలుగోడు), మార్చి 12 :**
గ్రామాల్లో ఏదైనా అభివృద్ధి జరగాలంటే ఒక్క టిడిపి తోనే సాధ్యమని, ముఖ్యంగా బెళుగుప్ప లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సోదరులు టిడిపి జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసుల సహకారంతో సుమారు 1.20 కోట్లతో నాణ్యతగా సిసి రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన బెళుగుప్ప లో ప్రధాన బస్ స్టాండ్ నుంచి గుండ్లపల్లి రోడ్డు, పెట్రోల్ బంక్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేసి పనులను ప్రారంభించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసీపీ కాలంలో ఎక్కడ కూడా గంప మట్టి ఎత్తలేదని, ఏమీ అభివృద్ధి జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి పయ్యావుల కేశవ్, సోదరులు పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 18 నెలల కాలంలోనే సుమారు 10 కోట్ల రూపాయల తో వివిధ పనులతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా మండల కేంద్రమైన బెళుగుప్ప లో బీసీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణాల కోసం ఇప్పటివరకు సుమారు 1.20 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ముఖ్యంగా స్మశానానికి వెళ్లే దారి చాలా అధ్వాన్నంగా ఉంటే ఎంపీడీవో కార్యాలయం నుండి స్మశాన వాటిక వరకు ముళ్ళకంపలను తొలగించి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేశామన్నారు. పంచాయతీ కార్యాలయాన్ని నిధులతోనే సుందరంగా తీర్చిదిద్దామన్నారు. ప్రజలకు



మాట్లాడుతున్న టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున

ఇబ్బందికరంగా తహసిల్దార్ కార్యాలయం ఉంటే పాత ఆసుపత్రి భవనాన్ని సుందరంగా తీర్చిదిద్ది అధికారులకు ప్రజలకు అనుకూలంగా మార్చామన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ లో డ్రైనేజ్ అద్వాన్నంగా ఉండి దుర్వాసన వెదజల్లుతుండడంతో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్లుగా పనుల నిమిత్తం వివిధ గ్రామాల నుంచి బెళుగుప్పకు వచ్చే ప్రజలకు సులబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడే వారిని దాన్ని గుర్తించి నూతనంగా నిర్మించామని తొందరలోనే సులబ్ కాంప్లెక్స్ ను ప్రారంభిస్తామన్నారు. ఎస్సీ కాలనీలో 25 లక్షల రూపాయలతో డ్రైనేజ్ పనులను, 30 లక్షల తో సిసి రోడ్లను నిర్మించామని గుర్తు చేశారు. మరొక ముఖ్యమైన అభివృద్ధి హై స్కూల్ సమీపంలోని పెద్దవంక బ్రిడ్జి నిర్మాణానికి 4.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, ఎంపీడీవో కార్యాలయం నుంచి బెళుగుప్ప ప్రధాన బస్టాండ్ మీదుగా గౌరసంద్రం మారెమ్మ గుడి వరకు డివైడర్లతో డబుల్ రోడ్డు తో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 3 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తొందర్లోనే వాటికి టెండర్లను పిలిచి పనులను ప్రారంభిస్తారన్నారు. బెళుగుప్ప లో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసిపి నాయకులు ముక్కున వేలు వేసుకునే విధంగా చేస్తున్నామన్నారు. షో ఫుట్ అప్ కాకుండా ప్రజలకు అవసరమైన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామన్నారు. రాబోవు మూడేళ్లలో మరో 20 కోట్లతో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. వచ్చే ఏ ఎన్నికల్లోనైనా వైసీపీ నాయకులు ఓట్లు అడిగేందుకు ప్రజల వద్దకు వెళ్లకుండా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ అభివృద్ధి అంతా ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తోందన్నారు. ఎవరు అభివృద్ధి చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. బెళుగుప్ప ను వివిధ రకాలుగా అభివృద్ధి చేసి మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. అభివృద్ధి పనులే కాకుండా ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు...



మాట్లాడుతున్న టిడిపి జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య



బాధితురాలికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## బాధితురాలికి చెక్కు అందజేత

*ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి..*

**తాడిపత్రి (తెలుగోడు), మార్చి 12 :**
స్థానిక బుక్కపట్నం వీధిలో నివాసముంటున్న దూదేకుల భానుకు గురువారం తన కార్యాలయంలో తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి నాలుగు లక్షల యాభై ఐదు రూపాయల చెక్కు అందజేశారు. పుట్లూరు మండలం కోమటికుంట్ల గ్రామంలో ఉన్న గాలి మరలలో విధులు నిర్వహిస్తున్న దూదేకుల అన్వర్ బాషా గత ఏడాది నవంబర్‌లో విధుల్లో ఉండగా ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి చెన్నైకి చెందిన గాలి మరల కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. దీంతో మృతుడి భార్య దూదేకుల భానుకు నాలుగు లక్షల యాభై ఐదు రూపాయల విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా భాను తండ్రి దూదేకుల సేవా సంఘం మాజీ అధ్యక్షుడు ఫక్రుద్దీన్ ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ మందల నాగరాజుకు ప్రతిష్టాత్మక 'భారత రత్న సమ్మాన్' పురస్కారం

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), మార్చి 12 :**
సామాజిక కార్యకర్త, వైద్యులు డాక్టర్ మందల నాగరాజు వైద్య సేవారంగంలో చేసిన విశేష కృషికి గానూ "భారత రత్న సమ్మాన్" పురస్కారం లభించింది. కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ రిజిస్టర్డ్ సంస్థ అయిన "హెల్పింగ్ హ్యూమన్స్" ఈ అవార్డు ప్రకటించింది. ఈ సందర్భంగా డాక్టర్ మందల నాగరాజు మాట్లాడుతూ "హెల్పింగ్ హ్యూమన్స్ సంస్థ తన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు నాపై బాధ్యతను మరింత పెంచింది. భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తాను," అన్నారు. ఈ పురస్కారం లభించినందుకు స్థానిక ప్రముఖులు, వైద్య బృందం మరియు మిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.






అవార్డుతో నాగరాజు



## నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ

*8051 మంది రైతులకు 4.86 కోట్లు విడుదల.. మండల వ్యవసాయాధికారి పృథ్వీ సాగర్..*

**బెళగుప్ప (తెలుగోడు), మార్చి 12 :**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పిఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవకు సంబంధించిన మూడో విడత నిధులను శు క్రవారం రైతుల బ్యాంక్ ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2025 - 2026 సంవత్సరానికి సంబంధించిన పీఎం కిసాన్ మూడో విడత నిధులను రైతుల సమక్షంలో విడుదల చేస్తారన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ మూడో విడత నిధులను 46. 80 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి మొత్తం రూ. 2, 808 కోట్లు, జమ చేస్తారన్నారు. ఇందులో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలోని 47680 మంది రైతులకు రూపాయలు 28. 32 కోట్లు అందులో బెళుగుప్ప మండలానికి సంబంధించి 8051 మంది రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు 3. 22 కోట్లు, పీఎం కిసాన్ నిధులు 1. 64 కోట్లు మొత్తము 4. 86 కోట్లు విడుదల అయ్యాయని అన్నారు. రైతుల ఖాతాల్లోకి 6 వేల రూపాయల చొప్పున జమ చేస్తారని మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ తెలిపారు.



మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు యశస్విని, శశిధర్

## మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎన్నికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**అగళి (తెలుగోడు), మార్చి 12 :**
అగళి ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఇరిగేపల్లి గ్రామ నివాసి వీణ, మంజునాథ్‌ల కుమార్తె యశస్విని, 8వ తరగతి విద్యార్థి శశిధర్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ -2025కు ఎంపికయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.విజయ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు యశస్విని, శశిధర్, వారి తల్లిదండ్రులను మండల విద్యాధికారి చంద్రశేఖర్ నాయుడు,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.విజయ కుమారి, ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు మరెన్నో మెరిట్ లు సాధించి స్కాలర్షిప్ లను పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## నేడు రైతన్నల ఖాతాల్లోకి రూ 3.24 కోట్లు జమ

### మండల వ్యవసాయాధికారి నాగరాజు

**అగళి (తెలుగోడు), మార్చి 12 :**
అగళి మండలంలోని రైతన్నల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా రూ. 3.24 కోట్లు శుక్రవారం జమకానున్నట్లు మండల వ్యవసాయ అధికారి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.



అగళి మండలంలో అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన 5747 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ,4,000 చొప్పున మొత్తం రూ,2.3 కోట్లు జమ చేయనున్నట్లు తెలిపారు. పీఎం కిసాన్ పథకానికి అర్హులైన 4689 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ,2,000 చొప్పున మొత్తం రూ 0.94 కోట్లు జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు పథకాల కింద కలిపి మొత్తం రూ. 3.24 కోట్లు మూడో విడతగా మార్చి 13, 2026 న అగళి మండలంలోని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు.అర్హులైన రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించుకోవాలని, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు వివరించారు.

## ఎన్ఎంఎంఎస్ -2025 కు ఎంపికైన అజయ్

**అగళి (తెలుగోడు), మార్చి 12 :**
మండలం పరిధిలోని పి బ్యాడిగెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న అజయ్ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి అజయ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తు లో ఇలాంటి విద్యాభివృద్ధి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించుటకు తమ వంతు శాయ శక్తులా కృషి చేస్తామన్నారు.





మృతి చెందిన శ్రీలక్ష్మి

## పెళ్లయిన 4 నెలలకే విషాదం గర్భిణి మృతితో కలకలం

### బత్తలపల్లిలో ఘటన.. సూసైడ్ నోట్ లభ్యమైందని సమాచారం..

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 12 :**
బత్తలపల్లి మండల కేంద్రంలో యువతి మృతి ఘటన కలకలం రేపింది. వివాహమై నాలుగు నెలలు కూడా గడవకముందే గర్భిణి అయిన నవవధువు మృతి చెందడం విషాదాన్ని మిగిల్చింది.స్థానికుల వివరాల ప్రకారం అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి (20)కు బత్తలపల్లికి చెందిన ఆలకుంట శ్రీనివాసులతో నాలుగు నెలల క్రితం వివాహమైంది. గురువారం ఉదయం భర్త ఇంటి పనుల నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో ఆమె ఇంట్లో ఫ్యాన్ కు వేలాడుతూ కనిపించింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు.ఈ ఘటనలో మృతురాలి వద్ద ఒక లేఖ లభ్యమైనట్లు సమాచారం. అయితే మృతురాలి బంధువులు భర్త కుటుంబంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్, తహసీల్దార్ స్వర్ణలత ఘటన స్థలాన్ని పరిశీలించారు.

# ప్రజల విశ్వాసమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం

**నల్లమాడ (తెలుగోడు), మార్చి 12 :**
మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి మండల వ్యాప్తంగా హాజరైన వైసీపీ శ్రేణులకు పంచిపెట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు. పార్టీ జెండాలను ఆవిష్కరించి పలు నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శి పొరకల రమణ మాట్లాడుతూ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేసే పార్టీగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తోందని, అదే విధంగా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల సంక్షేమ పథకాలు పార్టీ సిద్ధాంతాలకు ప్రతిబింబమని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతం చెందిందని తెలిపారు.



నల్లమడ వైయస్సార్ సర్కిల్‌లో కేక్ కట్ చేస్తున్న వైసిపి శ్రేణులు

మండల కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు ప్రతినిధిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిందన్నారు. నమ్మకం, నిబద్ధత, ప్రజల పట్ల సేవాభావం పార్టీని బలంగా నిలబెట్టాయని చెప్పారు. పార్టీ నాయకత్వం చూపించిన మార్గంలో కార్యకర్తలు పనిచేస్తూ ప్రజల మద్దతును మరింతగా పెంచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాంబశివరెడ్డి, దుద్దుకుంట వెంకటరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి, దొన్ని కోట నాగరాజు, ఆసాది ఆదినారాయణ, షంషీర్, మహమ్మద్ రఫీ, చిన్నాదేవి, కృష్ణారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రెడ్డిపల్లిలో..**
మండల పరిధిలోని రెడ్డిపల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా పంచాయతీ పరిధిలోని వైసీపీ శ్రేణులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ ప్రాముఖ్యతను వివరించారు. దివంగత నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం వైఎస్ఆర్సిపి పుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి సర్పంచ్ ప్రసాద్, వైఎస్ఆర్సిపి మండల యూత్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి, టిడి చక్రి రెడ్డి, వైస్ ఎంపీపీ సూర్యనారాయణ, షరీఫ్, ఆటో బాలు,మోహన్ నాయక్, నాగరాజు నాయక్, హోటల్ చాను నరసింహులు తదితర వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.



రెడ్డిపల్లి వైస్సార్ సర్కిల్లో వైసీపీ శ్రేణుల సంబరాలు

# 15 ఏళ్లుగా ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ పోరాటం

### ప్రజా సంక్షేమమే లక్ష్యం.. బత్తలపల్లిలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం..

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 12 :**
గత 15 ఏళ్లుగా ప్రజల సమస్యలపై పోరాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న పార్టీ వైఎస్సార్సీపీయేనని బత్తలపల్లి మండల వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని బత్తలపల్లిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కూడలిలో దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు నిరాశకు గురవుతున్నారని విమర్శించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం ప్రజల సమస్యలను గాలికొదిలేసి ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని మండిపడ్డారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నాయని తెలిపారు.గత ఐదేళ్లలో జగనన్న పాలనలో కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని గుర్తుచేశారు.ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి కమతం ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటూ నినాదాలు చేస్తున్న పార్టీ శ్రేణులు

కోటి సురేష్ కుమార్, కల్చరల్ విభాగం అధ్యక్షులు షరాబ్ యోగానంద ఆచారీ, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బండి వీరనారప్ప, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరీ బయపరెడ్డి, మండలం ఉపాధ్యక్షులు బ్యాళ్ల పెద్దయ్య, కో ఆప్షన్ మెంబర్ కరీం సాబ్, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్ కుమార్, సర్పంచ్ చల్లా కరుణాకర్ నాయుడు, మాజీ సర్పంచ్ చిన్న లింగారెడ్డి, చెడిపోతుల గోపాల్, నాయకులు గుర్రం నరసింహారెడ్డి, సంద్ర రామకృష్ణ, మందల నరసింహులు,షాషు, బాబ్జాన్, బోయ సాంబశివ, లోకేష్, వెంకట గారి పల్లి ఆదెప్ప, ఈడిగ కాసెప్ప, అక్కి ముసలప్ప సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాతాశిశు మరణాలు తగ్గించాలి


### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఫైరోజా..

**పుట్టపర్తి (తెలుగోడు), మార్చి 12 :**
తల్లి ప్రాణం కోల్పోవడం కుటుంబానికి తీరని విషాదమని, బిడ్డకు జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదని, జన్మిస్తున్న ఏ శిశువు ప్రాణాలు కోల్పోకూడదని, మాతాశిశు మరణాలను తగ్గించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఫైరోజా అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా మాతా శిశు మరణాల నివారణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం అధ్యక్షతన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి నెలలో జిల్లాలో సంభవించిన రెండు మాతృ మరణాలు, తొమ్మిది శిశు మరణాలపై కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి హాజరైన స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ నేహ తబస్సుమ్ రెండు మాతృ మరణాలకు గల కారణాలపై వివరాలు వెల్లడించారు. గర్భధారణ సమయంలో తల్లికి ఎదురైన ఆరోగ్య సమస్యలు, చికిత్స పరిస్థితులు, ప్రసవ సమయంలో ఎదురైన ఇబ్బందులపై కమిటీ సభ్యులు చర్చించారు. ఈ రెండు మాతృ మరణాలు తీవ్రమైన వైద్య సమస్యల కారణంగా సంభవించినవేనని, పరిస్థితుల దృష్ట్యా నివారించడం సాధ్యంకాలేదని కమిటీ



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఫైరోజా

అభిప్రాయపడింది.
అనంతరం హిందూపురం జిల్లా ఆసుపత్రి నుంచి వచ్చిన పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో నమోదైన తొమ్మిది శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో ఈ మరణాలు సంభవించినట్లు వెల్లడైంది. వాటిలో కొన్నింటిని సమయానికి సరైన వైద్య సేవలు అందితే నివారించే అవకాశాలు ఉన్నాయని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జన్మించిన తర్వాత వివిధ రకాల రుగ్మతలు ఉత్పన్నమవడం వల్ల శిశువులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, తల్లిదండ్రులకు కలిగే కడుపుకోతను ఎవరూ తీర్చలేరని పేర్కొన్నారు. ఇకపై జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరగకుండా ప్రతి స్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఆరోగ్య ఆశా కార్యకర్తలు గర్భిణీల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ అవసరమైన సమయంలో సమయస్ఫూర్తితో చర్యలు తీసుకోవాలని సూచించారు.
సమావేశంలో డిపిఎమ్ఓ నాగేంద్ర నాయక్, సామాజిక ఆరోగ్య అధికారి పొరకల వన్నప్ప, పీహెచ్ఎన్ఓ వీరమ్మ, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆరోగ్య అంగన్వాడి పర్యవేక్షకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఫైరోజా



సరస్వతీ పూజలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

## ఇష్టపడి చదవండి ఉత్తమ ఫలితాలు సాధించండి

**బత్తలపల్లి (తెలుగోడు), మార్చి 12 :**
పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపు. ఇక్కడ మీరు వేసే ప్రతి అడుగు భవిష్యత్తుకు పునాది అని షిర్డీసాయి హై స్కూల్ (విద్యాధరిపాఠశాల) కరెస్పాండెంట్ జ్వాలా లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణంలో సరస్వతి పూజ నిర్వహించారు. 25 మంది పదవ తరగతి విద్యార్థులు ఈ పూజలో కూర్చుని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. చదువును భారంలా భావించకుండా ఇష్టంతో చదివితే విజయం వరిస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ పూజ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, రవి నాయక్, మాధవి, మంజుల, నసీమా, రాజా తదితరులు పాల్గొన్నారు.



వైకాపా ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు

## అగళిలో ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అగళి (తెలుగోడు), మార్చి 12 :**
మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మొదట దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో స్వీట్లు పంచి పెడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమం లో మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, సర్పంచులు ముద్దరాజు, సరస్వతి వెంకటస్వామి, మంజుల నటరాజ్, రామకృష్ణప్ప, ఎంపీటీసీలు మంజుల సతీష్ గౌడ్,విమలసదానందారాధ్య, మాజీ సింగల్ విండో అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి,జయన్న,మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బిదురమ్మ చంద్రప్ప, సీనియర్ నాయకులు భోజేగౌడ్,తిమ్మరాయప్ప, శ్రీనివాస్, విశ్రాంత లెక్చరర్ హనుమంతరాయప్ప, రామచంద్రప్ప, గోవిందప్ప, నాగరాజు, అక్లీమ్, మాజీ ఎంపీటిసి శ్రీనివాస్, హరీష్, హనుమంతరాయప్ప(గుండ), పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకొంటున్న నాయకులు

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రొళ్ల (తెలుగోడు), మార్చి 12 :**
మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలు, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి,వైస్ ఎంపీపీ లింగరాజు,ఎంపీటీసీ జగదీష్ బాబు,మాజీ సింగల్ విండో అధ్యక్షులు సంతోష్, నాయకులు న్యాయవాది రంగనాధ్, యంజారప్ప, ఎరగుంటేశ్వర, మహంతేష్, నరసింహమూర్తి,సన్నామారప్ప, నాగభూషణ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి రాక

### వలస పంచాయతీ కన్వీనర్ బి.ఎస్. నాగరాజు సింగిల్ విండో అధ్యక్షుడు గణేష్..





**అమరాపురం (తెలుగోడు), మార్చి 12 :**
ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి శుక్రవారం అగ్రహారానికి వస్తున్నారని వలస పంచాయతీ కన్వీనర్ బి.ఎస్. నాగరాజు, అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్. గణేష్ తెలిపారు. గురువారం వలస పంచాయతీ కన్వీనర్ బి.ఎస్. నాగరాజు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలు ద్వారా మూడవ విడత నిధులు సందర్భంగా నేడు మండలంలోని అగ్రహారంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని రైతులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా గణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

### ఎంఇఓ శ్రీధర్ ..

**రొళ్ల (తెలుగోడు), మార్చి 12 :**
మండలంలో ఈనెల16నుంచి 31 వరకు జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసారు. మండలంలో 2025 26 విద్యా సంవత్సరంలో సంబంధించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. మండలంలో కేజీబీవీ, అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు. కేజీబీవీ పాఠశాల చీఫ్ సూపర్డెంట్ గా జీవి పవన్ కుమార్ రెడ్డి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా జనార్ధన్ నియమించబడ్డారు. అంబేద్కర్ గురుకుల సెంటర్కు సంబంధించి చీఫ్ సూపర్డెంట్ గా ఎల్ఆర్ గిరి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా ఎల్ రాఘవేంద్ర ని నియమించారని తెలియజేశారు. కేజీబీవీ సెంటర్కు 226 మంది అంబేద్కర్ గురుకుల సెంటర్ కు 270 మంది విద్యార్థులను కేటాయించినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందుగానే మండల విద్యాశాఖ అధికారి ఆయా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి తగిన సౌకర్యాలని ఏర్పాటు చేయించారు. విద్యార్థులకు సరిపడా డెస్కును ఆయా సెంటర్లకు సరఫరా చేసి పరీక్ష హాలును సిద్ధం చేసారు. తగినంత వెలుతురు గాలి ఉండేటట్లు కిటికీలు ట్యూబ్లైట్లు ఫ్యాన్ లు ఏర్పాటు చేసామన్నారు అలాగే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగడానికి మంచినీరు కూడా ఏర్పాటు చేసినట్లు పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యార్థులకు వైద్య పరమైన సహాయాన్ని అందించుటకు గాను వైద్యశాఖ వారికి తెలియజేసారు. పరీక్షలు నిర్వహించడంలో సహాయం కొరకు మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించాలన్నారు.



పరీక్ష కేంద్రాల్లో సిద్ధం చేసిన టేబుళ్లు



పరీక్ష కేంద్రాలకు టేబుళ్లను తరలిస్తున్న దృశ్యం




మురుగు నీరు నిల్వ ఉన్న రహదారిపై ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని సీపీఐ ధర్నా

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 12 :**
పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పారిశుధ్యం పూర్తిగా లోపించి, రహదారిపై నీరు నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రజలకు సేవలు అందించాల్సిన కార్యాలయం ముందే డ్రైనేజీ నీరు నిలిచి దుర్వాసన వస్తున్నా పట్టించుకోని అధికారులు, గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చునని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీ కార్యదర్శి ప్రజలతో ఇంటి పన్ను అధికంగా వసూలు చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ ప్రభావతి దేవికి, ఎంపీపీ శ్రీవిద్య, రామ్మోహన్ రెడ్డికి అందజేశారు. ఇందుకు స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు కుమ్మరి చంద్ర, తిక్కన్న, నాయకులు హనుమంతు, నాగరాజు, ఎర్రన్న, ఈరన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడీవో ప్రభావతి దేవికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## బిబదినేహాల్‌లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**కౌతాళం (తెలుగోడు), మార్చి 12 :**
కౌతాళం మండలంలో. బదినేహాల్ గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్షికోత్సవ వేడుకలను ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి ఆదేశాల మేరకు, గ్రామ సీనియర్ నాయకులు బి.ఆర్.వీరభద్ర గౌడ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా.వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి సాయి గౌడ,విశ్వనాథ రెడ్డి, మూదుక రెడ్డి పూలమాల వేసి పార్టీ జెండా ఆవిష్కరించారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తలకు రాబోయే కాలంలో ఎమ్మెల్యే సహకారంతో మంచి చేయడంతో పాటు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమాజ శ్రేయస్సు కోసం మా కుటుంబం, అన్నదమ్ములు రవి గౌడ,నకేష్ గౌడ సైతం అన్ని విధాలుగా ముందుంటామని తెలిపారు. వైఎస్సార్ గ్రామ కమిటీ ,అనుబంధ సంఘాల సభ్యులతో పదవ తరగతి విద్యార్థుల గురించి అరా తీశారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విజయం రూపంలో పాఠశాలకు మంచి పేరు రావాలని అందరు మంచి మార్కులతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. 110 మంది విద్యార్థులకు పెన్నులు అందించారు. అలాగే ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి పదవ తరగతిలో కన్నడ,తెలుగు,ఇంగ్లీషు మీడియంలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ప్రథమ బహుమతులు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసన్న గౌడ,మాజీ యం. పి.టి.సి. సభ్యులు ఉమా కాంత రెడ్డి, గ్రామ పెద్దలు,ప్రజలు,కార్యకర్తలు,వైఎస్సార్ అనుబంధ కమిటీ సభ్యులు, అత్రి గౌడ యూత్ సభ్యులు పాల్గొని పార్టీ




వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


ఎస్ఐ మారుతికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

## ఎస్ఐ మారుతిని కలిసిన టీడీపీ నేతలు

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 12 :**
పెద్దకడబూరు మండల పోలీసు స్టేషన్ లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఈ. మారుతిని టీడీపీ నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్నతుంబళం సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ బూత్ ఇన్ చార్జ్ మురళీ కృష్ణ, చిన్నకడబూరు గ్రామానికి చెందిన టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, టీడీపీ గ్రామ అధ్యక్షులు కల్లు లక్ష్మన్న, నాయకులు బుసిరెడ్డి కొత్త ఎస్ఐ మారుతికి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గ్రామాలలో శాంతిభద్రతలు, ప్రజల జీవన పరిస్థితులను వివరించారు. శాంతిభద్రతలు నెలకొల్పేందుకు నాయకులు సహకరించాలని ఎస్ఐ కోరారు.


ఎస్ఐ మారుతికి శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్నకడబూరు టీడీపీ నాయకులు


మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ నాగరాజు రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కుమార్. హాజరైన అధికారులు

### ప్రజా సమస్యలకు పరిష్కారం లేకుండా

# ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

### హాజరు కాని అధికారులు.. చర్చకు రాని తాగునీరు, విద్య, వలస సమస్యలు..

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 12 :**
ప్రజా సమస్యలకు పరిష్కారం లేకుండానే మండల సర్వసభ్య సమావేశం ముగిసింది. గురువారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ప్రభావతి దేవి ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరిగింది. మండల సర్వసభ్య సమావేశం ప్రజా సమస్యలకు స్పష్టమైన పరిష్కారాలు లేకుండానే ముగిసిందని సమావేశంలో పాల్గొన్న పలువురు సభ్యులు, ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే అనేక కీలక అంశాలు చర్చకు రాకపోవడం, పలువురు ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడం సమావేశంపై విమర్శలకు తావిచ్చింది. సాధారణంగా మండల సర్వసభ్య సమావేశాలు గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించేందుకు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే ఈ సమావేశంలో అలాంటి చర్చలు జరగలేదని పలువురు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా గ్రామాల్లో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యపై సమగ్ర చర్చ జరగకపోవడం పట్ల ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్య కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే విద్యార్థుల సమస్యలు కూడా సమావేశంలో ప్రస్తావనకు రాకపోవడం గమనార్హం. మండలంలో ఇద్దరు ఎంఈవోలు ఉన్నా కనీసం ఒక్కరూ కూడా హాజరు కాకపోవడం విశేషం. వలసలను తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై కూడా ఎలాంటి చర్చ జరగకపోవడం ఇక్కడి ప్రజలు చేసుకున్న దురదృష్టం. గ్రామీణ విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలపై కూడా సరైన చర్చ లేకపోవడం పట్ల పలువురు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖ అధికారులు అయిన ఎంఈఓలు సమావేశంలో స్పష్టమైన వివరాలు ఇవ్వలేకపోయారని పేర్కొన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖల్లో అమలవుతున్న పథకాలపై సరైన అవగాహన లేకపోవడం సమావేశంలో బయటపడిందని సభ్యులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఎంఎన్ఆర్ఈజీఎస్ వంటి ఉపాధి హామీ పథకం, ఇతర కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పరిస్థితిపై స్పష్టమైన సమాచారం ఇవ్వలేకపోయారని విమర్శలు వినిపించాయి.


ఈఓఆర్డీ జయరాముడుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు. ఎంపీపీ, అధికార పార్టీ ఎంపీటీసీ మధ్య వాగ్వివాదం

**ఎంపీపీ, అధికార పార్టీ ఎంపీటీసీ మధ్య వాగ్వివాదం..**
వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని అధికార పార్టీకి చెందిన హనుమాపురం గ్రామ ఎంపీటీసీ నరవ శశిరేఖ ఈసీ ఖాదర్ బాషాను నిలదీయడంతో ఎంపీటీసీ నరవ శశిరేఖ, ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎంపీపీ శ్రీవిద్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎంత అధికార పార్టీ ఎంపీటీసీ అయినా ప్రతి శాఖ అధికారి ప్రసంగానికి అడ్డు తగలడం మంచిది కాదని, సభ్యులందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఎంపీపీ శ్రీవిద్య హితవు పలికారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీటీసీగా తాను కోరితే మీకెందుకు అభ్యంతరమని ఎంపీపీతో నరవ శశిరేఖ వాదన చేశారు. కూటమి ప్రభుత్వం గురించి గొప్పగా చెప్పొవద్దని, ఏడాదిగా ఎంపీటీసీలకు వేతనాలు ఇవ్వలేదనే విషయాన్ని అధికార పార్టీ ఎంపీటీసీ గుర్తించుకుంటే మంచిదని హితవు పలికారు. అలాగే డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై నిర్లక్ష్యం చేస్తున్న ఈఓఆర్డీ జయరాముడుపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాల్య వివాహాల నివారణపై అడిగిన ప్రశ్నలకు ఐసీడీఎస్ శాఖ అధికారులు తగిన సమాధానాలు ఇవ్వలేకపోవడంపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. అలాగే పీఎం సూర్య ఘర్ పథకంపై విద్యుత్ శాఖ అధికారులకు సరైన అవగాహన లేకపోవడం కూడా సమావేశంలో బయటపడిందని పేర్కొన్నారు. ఇక కొంతమంది సర్పంచులు, ఎంపీటీసీలు కూడా తమ బాధ్యతలపై సరైన అవగాహన లేకుండానే సమావేశంలో పాల్గొన్నారని విమర్శలు వినిపించాయి. చాలా మంది ప్రజాప్రతినిధులు సమావేశంలో చురుకుగా పాల్గొనకుండా కేవలం ప్రేక్షకుల్లా ఉండిపోయారని పలువురు అభిప్రాయపడ్డారు. మరోవైపు సమావేశానికి ఆలస్యంగా వచ్చిన స్పెషల్ ఆఫీసర్ నాగరాజు రావు వివిధ శాఖల అధికారుల నుంచి తూతూ మంత్రంగా కొన్ని ప్రశ్నలను మాత్రమే అడిగి చేతులు దులుపుకున్నారు. అధికార పార్టీకి చెందిన నామినేటెడ్ పోస్టుల నాయకులు మాత్రం సమావేశంలో పాల్గొన్నా తమ శాఖల గురించి నోరు మెదపలేదు. మొత్తానికి ప్రజా సమస్యలపై సమగ్ర చర్చ జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం చివరికి కేవలం చాయ్, కాఫీ, మజ్జిగ ప్యాకెట్లు, స్వీట్లు పంపిణీతోనే ముగిసిందని పలువురు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోకుండా సమావేశం ముగియడం పట్ల స్థానిక ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

**ఎంపీపీ శ్రీవిద్యను సన్మానించిన గ్రామ సర్పంచులు..**
ఇదిలావుండగా సర్పంచుల కాలం ముగుస్తుండడంతో ఆయా గ్రామాల సర్పంచులు చంద్రశేఖర్, నాగరాజు, హనుమంతు, ఇస్మాయిల్ తదితరులు ఎంపీపీ శ్రీవిద్యకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే ఆయా గ్రామాల సర్పంచులను ఎంపీపీ శ్రీవిద్య శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేర్ ఖాన్ పటేల్, తహశీల్దార్ గీతా ప్రియదర్శిని, ఏవో సుచరిత, వైద్యాధికారిణి ఫిరదౌస్, ఏఈలు మల్లయ్య, సాయి కుమార్, ఏపీఎం శ్రీనివాసులు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వీర గోవిందమ్మ, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.


ఎంపీపీ శ్రీవిద్యను సన్మానిస్తున్న గ్రామ సర్పంచులు. గ్రామ సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీవిద్య


పెద్దకడబూరులో వైసీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు. బాపులదొడ్డిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం పుట్టిన పార్టీ వైసీపీ

### వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ..

**పెద్దకడబూరు (తెలుగోడు), మార్చి 12 :**
దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి ఆశయ సాధన కోసం పుట్టిన పార్టీ వైసీపీ అని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ బూత్ విభాగం తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రఘురామ్, వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి శివరామరెడ్డి, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న స్పష్టం చేశారు. గురువారం పెద్దకడబూరు మండల పరిధిలోని గవిగట్టు, బాపులదొడ్డి, పెద్దకడబూరు గ్రామాలలో వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాపులదొడ్డిలో వైసీపీ గ్రామ అధ్యక్షులు మహదేవ ఆధ్వర్యంలో కోసిగి రహదారిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గవిగట్టులో గ్రామ సర్పంచ్ నాగరాజు, వైసీపీ నాయకులు గాదిరెడ్డి, మునిస్వామి, బంగారయ్య వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పెద్దకడబూరు గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ పార్టీని స్థాపించారన్నారు. రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీవిద్య, సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మి, సుజాత, మల్లేష్, కురువ వెంకటేష్, వైసీపీ నాయకులు దయ్యాల మహబూబ్, దస్తగిరి, బారుసబ్బు అనిల్, సుందరం, ఏసన్న, కాసిం, ప్రసాద్, నరసన్న, రామాంజని, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


గవిగట్టులో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు.


బాపులదొడ్డిలో వైసీపీ జెండాను ఆవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు.
కంబళదిన్నెలో వైసీపీ జెండాను ఆవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు

## శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి తిలకంపై సూర్యకిరణాలు

**కోసిగి (తెలుగోడు), మార్చి 12 :**
కోసిగి సిద్దప్ప పాళెం ఊరువాకిలి సమీపంలోవెలసిన ఆర్యవైశ్య కులబాంధవుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఉదయం ఉదయించే సూర్య కిరణాలు అమ్మవారి తిలకం తాకాయి. గురువారం పాల్గుణ మాసం నవమి రోజున మొట్టమొదటి సారిగా అమ్మవారి మొఖం పై వక్రతోరణం ఆకారంలోని అమ్మవారి తిలకం వరకు సూర్యకిరణాలు పడడం ఎంతో శుభపరిణామమని ఆ ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. ఆర్యవైశ్యకులబాంధవుల సహకారంతో గత ఏడాది ఫిబ్రవరి 7వ తేదిన మాఘశుద్ధ దశమి నూతనంగా అమ్మవారి ఆలయం నిర్మాణం చేపట్టి ప్రారంభోత్సవం చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి రోజు సూర్య కిరణాలు ఉదయం మొదటగా ఆలయంకు 10 అడుగులు దూరంలో ఉన్న తలుపులు వరకు


శ్రీ వాసవి కనకపరమేశ్వరి దేవి తిలకంను తాకిన సూర్యకిరణాలు

మాత్రమే పడేవన్నారు. కానీ మూడు రోజులుగా ఉదయం 6.40గంటల నుంచి 6.50 నిమిషాలకు సూర్యకిరణాలు ఆలయంలో గర్భగుడివరకు ప్రవేశించాయి. మేన్నటి దినం మంగళవారం ఉదయం అమ్మవారి పాదాల వరకు, బుధవారం ఉదయం అమ్మవారి నాభి వరకు, గురువారం రోజున అమ్మవారి తిలకం వరకు సూర్య కిరణాలు ప్రవేశించాయాన్నారు. అమ్మవారి తిలకం వరకు పడడంతో మా కులబండవులు అందరికి శుభ పరినామమని సంతోషం వ్యక్తం చేసి అమ్మా వారికి ప్రత్యేక పూజలు చేశారు.

# ఎన్ఎంఎంఎస్‌కు అలుపనపల్లి విద్యార్థి నవీన్ ఎంపిక

**రొళ్ల (తెలుగోడు), మార్చి 12 :**
మండల పరిధిలోని అలుపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 8 వ తరగతి చదువుతున్న బి. నవీన్ ను నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ ఎం ఎం ఎస్ )కు ఎంపికైనట్లు ఎం ఇ ఓ శ్రీధర్, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతా తెలిపారు. ఈ విద్యార్థి కి 9 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం 12000 రూపాయలు స్కాలర్షిప్ ను అందించనున్నట్లు వారు తెలిపారు. ఎం ఇ ఓ శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు లతా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.



# నేడు రైతుల ఖాతాలో రూ.3.79 కోట్లు జమ

### వ్యవసాయధికారి వెంకటబ్రహ్మం ..

**రొళ్ల (తెలుగోడు), మార్చి 12 :**
మండలంలోని రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా రూ.3.79 కోట్లు జమ కానున్నట్టు మండల వ్యవసాయ అధికారి వెంకటబ్రహ్మం ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలో అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన 6446 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ,4,000 చొప్పున మొత్తం రూ,2.58 కోట్లు జమ కానున్నట్లు తెలిపారు. అలాగే పీఎం కిసాన్ పథకానికి అర్హులైన 6042 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ,2,000 చొప్పున మొత్తం రూ 1.21 కోట్లు జమ కానున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు పథకాల కింద కలిపి మొత్తం రూ. 3.79 కోట్లు మూడో విడతగా శుక్రవారం మండలంలోని రైతుల బ్యాంకు ఖాతాల్లోకి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు జమ చేస్తున్నారని తెలిపారు. అర్హులైన రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించుకోవాలని, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటబ్రహ్మం తెలిపారు.





# నేడు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల రాక

### తెలుగు యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్

**అమరాపురం (తెలుగోడు), మార్చి 12 :**
రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయనున్న సందర్భంగా శుక్రవారం 3 గంటలకు అమరాపురం మండలం వి. అగ్రహారం సర్పంచ్ ధనుంజయ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, శ్రీనివాస్ మూర్తి, వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ పాల్గొంటారని తెలుగు యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ తెలిపారు. అమరాపురం మండలంలోని తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ కుటుంబ సభ్యులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగు యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ కోరారు.



# నేడు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాలో జమ

### క్లస్టర్ కన్వీనర్ అగ్రహారం నవీన్

**అమరాపురం (తెలుగోడు), మార్చి 12 :**
అమరాపురం మండలం వి. అగ్రహారం గ్రామంలో శుక్రవారం సాయంకాలం 3 గంటలకు రైతులకు మూడవ విడత అన్నదాత సుఖీభవ నిధులు రైతు ఖాతాలలో జమ చేసే కార్యక్రమంలో మడకశిర శాసనసభ్యులు, టి.టి.డి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు , మాజీ శాసనమండలి సభ్యులు, టి.డి.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొంటారని క్లస్టర్ కన్వీనర్ అగ్రహారం నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావం

## తనకల్లులో ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**తలుపుల (తెలుగోడు), మార్చి 12 :**
వైఎస్సార్సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని తలుపుల మండలంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తలుపుల పట్టణంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బియస్ మక్బూల్ మాట్లాడుతూ ప్రజల ఆశయాలను నెరవేర్చాలనే లక్ష్యంతో ఏర్పడిన వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాల్లా ముందుకు నడిపిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ఉద్యమపార్టీగా వైఎస్సార్సీపీ ఎదిగిందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చూపిన ప్రజాసేవా మార్గంలో పార్టీ ప్రయాణం సాగుతోందని, ప్రజల మద్దతుతో మరింత బలంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ అజెండా అని, ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పని చేయాలని పిలుపునిచ్చారు.



వైయస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తున్న బిఎస్ మక్బూల్



మక్బూల్‌ని సత్కరిస్తున్న వైసిపి శ్రేణులు

పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు పార్టీ జెండాలు ఎగురవేసి మిఠాయిలు పంచుకున్నారు. వైఎస్సార్సీపీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు నినాదాలతో వేడుకలను ఉత్సాహభరితంగా మారాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాక్టివిటీ వింగ్ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, తలుపుల మండల ఎంపీపీ రఫీ నాయక్, కుర్లీ శివారెడ్డి, సురేంద్ర రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రభు వర్ధన్, సూరం సురేంద్ర నాథ్ రెడ్డి, పండు, షేక్షావలి, మల్లీ నాయుడు, పతి నాయుడు, పెద్ది నాయుడు, మర్రి వేమయ్య, నరసింహులు, అరిఫుల్ల, వేమన గొంది రామచంద్ర, దివాకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఎర్రం రెడ్డి, ఉత్త రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మహబూబ్ బాషా, నరసింహారెడ్డి, హుస్సేన్ మియా, వెంకటేష్, వెంకట్, శ్రీనాథ్, అంజి, శ్రీనివాసులు, మస్తాన్, సిద్దుగురుపల్లి బాలకృష్ణ, నరేష్, నారాయణరెడ్డి, జనార్దన్ రెడ్డి , వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జగనన్నకు మద్దతుగా నిలిచే యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా శ్రీ సరస్వతిదేవి పూజ

## 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ..

**అమరాపురం (తెలుగోడు), మార్చి 12 :**
మండల కేంద్రమైన అమరాపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం శ్రీ సరస్వతిదేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర తెలిపారు. శ్రీ సరస్వతిదేవి చిత్ర పటానికి ప్రత్యేక అలంకరణ చేసి, మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం వితరణ చేసారు. విద్యార్థులు పూజలో పాల్గొని పబ్లిక్ పరీక్షలో మంచి పరీక్షలు సాధించే దిశగా విద్యా బుద్ధులను ప్రసాదించిన, మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించేందుకు తమను దీవించాలని విద్యార్థులు శ్రీ సరస్వతి మాత ను ప్రార్థించి వేడుకున్నారు. అదే విదంగా త్వరలోనే జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబందించిన హాల్ టికెట్ లను విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ హాజరై పాఠశాల ఆవరణంలో ఉన్న శ్రీ సరస్వతి దేవి విగ్రహంనకు వివిధ అభిషేకములు జరిపించి, ప్రత్యేక అలంకరణ చేసి, మహా మంగళ హారతినిచ్చి తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. వి. రమేష్, శ్రీనివాస్ మూర్తి, తదితరులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీ సరస్వతీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు సూచనలు అందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర



పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర , ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మూర్తి. హాల్ టికెట్లు అందుకున్న పదవ తరగతి విద్యార్థులు

# శ్రీశైలంలో కొనసాగుతున్న కన్నడ భక్తుల రద్దీ

**శ్రీశైలం (తెలుగోడు), మార్చి 12 :**
ప్రముఖ శైవ క్షేత్రంగా శక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీశైలం మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఉగాది పర్వదినాన దర్శించుకునేందుకు కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు కాలినడకన వాహనాల్లో అధిక సంఖ్యలో శ్రీశైలం చేరుకుంటున్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఉగాదికి కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు కాలినడకన వాహనాల్లో శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని సేవించుకోవడం ఆనవాయితీగా వస్తుంది అందులో బాగా ఉన్నాయి అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకుంటున్నారు 60 వేలకు మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆలయ అధికారులు ఆలయ వేళలో మార్పులు చేసి భక్తులందరికీ కూడా సంతృప్తికరమైన దర్శనాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల రద్దీకి అనుగుణంగా సేమియానాలు టెంట్లు పార్కింగ్ ప్రదేశాలలో ప్రత్యేక ఏర్పాట్లు దేవస్థానం వారు ఇప్పటికే చేసి ఉన్నారు భక్తుల తాకిడి రోజురోజుకు పెరుగుతోంది.



శ్రీశైలంలో భక్తుల రద్దీ



కాలినడకన శ్రీశైలం చేరుకుంటున్న కన్నడ భక్తులు







కాలినడకన శ్రీశైలం చేరుకుంటున్న కన్నడ భక్తులు




మాట్లాడుతున్న జనసేన నాయకులు, అల్లం చంద్రశేఖర్

# అనవసర విమర్శలు సరికాదు

### జనసేన నాయకులు అల్లం చంద్రశేఖర్..

**ప్రొద్దుటూరు (తెలుగోడు), మార్చి 12 :**
తనపై అనవసర విమర్శలు చేయడం సరికాదని జనసేన నాయకులు, ప్రొద్దుటూరు బలిజ సంఘం నాయకులు అల్లం చంద్రశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల స్థానిక పాత మార్కెట్ లోని ఆంజనేయస్వామి పాలకమండలి ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు తాను వైసిపి వారికి మద్దతుగా పని చేశానని జనసేన నాయకులతో మాట్లాడారని, కానీ కేవలం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చిన్న కుమార్తె వివాహ రిసెప్షన్ సమయంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి వీధిలో అందరితో పాటు తనకు ఆహ్వానం పలికారని స్పష్టం చేశారు. తాను గత ఎన్నికల్లో జన సేనాని పవన్ కళ్యాణ్ సూచనలతో కూటమి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించానని గుర్తు చేశారు. అదేవిధంగా తాను బలిజ సంఘం తరపున కార్యాలయం ఏర్పాటు కు కృషి చేశానని, విదేశీ విద్యకు సహకరించారని, కుట్టు మిషన్ల పంపిణీ, కాపు కులస్తుల వివాహ పరిచయ వేదిక నిర్వహించానని వివరించారు. తనపై ఘంటసాల వెంకటేశ్వర్లు బలిజ సంఘం ఎన్నికలలో గెలవాలని సవాల్ విసిరారు. అదేవిధంగా జనసేన నాయకులు మాదాసు మురళీ మాట్లాడుతూ జనసేన నాయకులు ఎవరూ కూటమికి వ్యతిరేకంగా పనిచేయరని, బహిరంగ విమర్శలు చేయడం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సుబ్రహ్మణ్యం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



వైకాపా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

# వైకాపా నూతన కార్యాలయం ప్రారంభం

**ముద్దనూరు (తెలుగోడు), మార్చి 12 :**
స్థానిక స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని (తాడిపత్రి కడప ముద్దనూరు నుండి ప్రొద్దుటూరు కడప వెళ్లే) జాతీయ రహదారిలో గురువారం వైయస్సార్సీ పార్టీ నూతన కార్యాలయం ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల నాయకులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మండల నాయకుల, కార్యకర్తల సమక్షంలో కార్యాలయం రిబ్బన్ కటింగ్ ద్వారా ప్రారంభోత్సవం చేశారు. అలాగే కార్యాలయం ఎదురుగా వైయస్సార్ పార్టీ జెండా నావిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



టీకా వేస్తున్న వైద్యాధికారులు

# గర్భాశయ క్యాన్సర్‌ను పూర్తిగా నివారిద్దాం

**టి.సుండుపల్లి (తెలుగోడు), మార్చి 12 :**
గర్భాశయ క్యాన్సర్‌ను పూర్తిగా నివారించేందుకు ప్రభుత్వం ఉచితంగా హెచ్.పి.వి వ్యాక్సిన్ ను వేయడం జరుగుతుందని వైద్యాధికారులు, డాక్టర్ రుబీనా, ఫర్హా కనం, డాక్టర్ దిలీప్ గుప్తా లు తెలిపారు. గురువారం మండలంలోని సుండుపల్లె, రాయవరం ప్రాథమిక వైద్య కేంద్రాల్లో మహిళల్లో సర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ, ముఖ క్యాన్సర్) నివారణ టీకాలను వేయడం జరిగిందన్నారు. 14 సంవత్సరాల లోపు వయసు ఉండే మహిళలకు ఈ టీకాను వేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మూడు నెలల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నందు ఈ టీకాను వేస్తున్నట్లు తెలిపారు.ఈ టీకా వేయించుకుంటే గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వీరనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**అమరాపురం (తెలుగోడు), మార్చి 12 :**
ఆర్ డి టి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలని సంస్థ డైరెక్టర్లు నిరంజన్, మల్లికార్జున్ పేర్కొన్నారు. స్థానిక ఆర్డిటి కమ్యూనిటీ భవనములో సి. డి. సి. సభ్యులతో సమావేశం నిర్వహించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే వారు సంపాదించిన మొత్తంలో కొంతమేర పొదుపు చేయాలని చిన్నచిన్న వ్యాపారాలు, పశు పోషణ తదితర వాటితో ఆర్థిక అభివృద్ధి పొందవచ్చునని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మీనాక్షి, రామాంజనేయులు, సుధాకర్, ఓబులేష్,, జయచంద్ర,రెడ్డి, సి. ఓ. లు మహేష్ మంజునాథ్ కుల్లాయప్ప తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ డి టి సంస్థ డైరెక్టర్ నిరంజన్, రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున



సమావేశానికి హాజరైన మహిళలు



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు లేని అర్పిస్తున్న వైసిపి నాయకులు

# బెళుగుప్పలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బెళగుప్ప (తెలుగోడు), మార్చి 12 :**

బెళుగుప్పలో గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కురుబ శ్రీనివాసులు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు శివలింగప్ప, నాయకుల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వైసీపీ నాయకులతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారాధ్యంలో, ఉరవకొండ వైసీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో పార్టీని గ్రామస్థాయి నుంచి అభివృద్ధి చేసి, పూర్వవైభవంతో మరలా రాష్ట్రంలో అధికారాన్ని చేపడుతామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కురుబ శ్రీనివాసులు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు శివలింగప్ప, అంకంపల్లి సర్పంచ్ రుద్రానంద, మండల వైసీపీ ఉపాధ్యక్షులు కరుణాకర్, నాయకులు గుండ్లపల్లి వెంకటరెడ్డి, ఎర్రగుడి ఎర్రిస్వామి, నరిగన్న, పాతన్న, తిప్పేస్వామి నాయక్, తగ్గుపర్తి నరేంద్ర, రమినేపల్లి అనిల్, నరసింహారెడ్డి, సుంకా నాయక్ ఇతర నాయకులు పాల్గొన్నారు



వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకుంటున్న ీ పార్టీ నాయకులు కార్యకర్తలు

# కనేకల్‌లో ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు

**కనేకల్ (తెలుగోడు), మార్చి 12 :**

వైయస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండల వైఎస్సార్సీపి పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం వద్ద వైయస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసే సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి రాజగోపాల్ , జై రామ్ రెడ్డి, సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ ఎస్ ఆర్ సి పి పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16 వ సంవత్సరంలోకి దిగ్విజయంగా అడుగుపెడుతున్న పార్టీ అని నాయకులు అన్నారు. రెండు సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సక్రమమైన పరిపాలన లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోవడం వైఎస్ జగన్ పరిపాలన అద్భుతంగా ఉందని కొనియాడుతున్నారన్నారు. జగన్ పరిపాలనలో ప్రజలు సంతోషంగా ఉండే వాళ్ళని కూటమి పరిపాలన వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని మచ్చుమర్రి గ్రామంలోఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ, ఉషారాణి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి,తిమ్మప్ప, బద్రి నారాయణ, ఆలూరు చిక్కన్న, పంద్రప్ప, హాళ్లి నాగరాజు, శర్మాస్, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్న టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున పెద్ద తిప్పయ్య ఇతర నాయకులు

# సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**బెళగుప్ప (తెలుగోడు), మార్చి 12 :**

బెళుగుప్పలో గురువారం జిల్లా టిడిపి నాయకులు మల్లికార్జున పెద్దతిప్పయ్య ల ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సోదరులు టిడిపి జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో సుమారు 30 లక్షల రూపాయల నిధులతో మెయిన్ రోడ్డు నుంచి దొడ్లో గోపాల్ రెడ్డి, మెకానిక్ బాషా షాపు ముందర నుంచి గుండ్లపల్లి రోడ్డు పెట్రోల్ బంక్ వరకు సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సి సి రోడ్డు ఏర్పాటుతో ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్దతిప్పయ్య, నాయకులు ధనుంజయ రెడ్డి, జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ, కాంట్రాక్టర్ ఆంజనేయులు,

# సీపీఐ నాయకులు రమేష్ బాబుకు పరామర్శ

*సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.డి.జగదీష్.*

**గుత్తి (తెలుగోడు), మార్చి 12 :**

పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకున్న సీపీఐ సీనియర్ నాయకులు రమేష్‌బాబుని గురువారం ఉదయం గుత్తి,ఆర్ఎస్ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, గుత్తి పట్టణ కార్యదర్శి,రాజు యదవ్,సీనియర్ నాయకులు, డ్యానీయల్, రామకృష్ణ పీఎం టిఎంబాషా తదితరులు పరామర్శించారు. అన్నివేళలా అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు.



రమేష్ ను పరామర్శిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్

# సరస్వతీ నమోస్తుతే..


## బెళుగుప్ప జడ్పీ హైస్కూల్లో భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ..

**బెళగుప్ప (తెలుగోడు), మార్చి 12 :**

బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు రాంబాబు స్వామి ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.పూజ తర్వాత విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు,మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుంచి జరగబోవు 10వ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షలు బాగా రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ, ప్రణాళిక బద్ధంగా చదివితే పబ్లిక్ పరీక్షలలో ఉత్తమమైన మార్కులు వస్తాయన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో విజయవంతంగా రాణించాలంటే విద్యార్థులందరూ సహనం, త్యాగం, ధైర్యం ,కృషి ,పట్టుదల కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి జీవితంలో రాణించాలని విద్యార్థులను ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, ఉపాధ్యాయులు స్వర్ణలత, శ్రీనివాసులు, నాగరాజు, సంజీవ్ కుమార్, రామ్మూర్తి, వెంకట్ నారాయణ , గోవిందరెడ్డి ఉమా ప్రసన్న, , సుచరిత, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు...




విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం



బెళుగుప్ప జడ్పీ హైస్కూల్లో సరస్వతీ పూజలు నిర్వహిస్తున్న హెచ్ఎం వెంకట ప్రసాద్ .విద్యార్థులను ఆశీర్వదిస్తున్న అర్చకులు రాంబాబు

# వైసీపీ ఆవిర్భావం చరిత్రాత్మకం

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం .. పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వరరెడ్డి..

**పామిడి (తెలుగోడు), మార్చి 12 :**

వైసీపీ ఆవిర్భావం చరిత్రాత్మకం అని ఆపార్టీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వరరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన వైసీపీ శ్రేణులు గురువారం ఆపార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాగూర్ ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని జగన్మోహనరెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందించిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి జగన్మోహనరెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రతినబూనారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ నాయకులు తుల్లాబాయ్, సల్లావుద్దీన్, పామిడి సూరి, మహేశ్వరరెడ్డి, రామచంద్ర, రామ్మోహనరెడ్డి, శివ, అబూ సాలేహా మహబూబ్ బాషా, సుంకన్న, దేవరాజ్, నీలకంఠారెడ్డి, షాషావలి, గోపాల్, నాగేష్, ఉదయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం.



కేకు కట్ చేస్తున్న దృశ్యం

# నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

## డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా ..

**పామిడి (తెలుగోడు), మార్చి 12 :**

వికసిత్ భారత్ జీరాంజీ పథకం అమలులో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా హెచ్చరించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు వికసిత్ భారత్ జీరాంజీ పథకం సిబ్బందితో గురువారం కార్మిక సమీకరణ, కార్మిక బడ్జెట్ ఇతరత్ర అంశాలపై డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా సమీక్షించారు. పథకాన్ని పకడ్బంధీగా అమలు చేస్తూనే వలసల నివారణకు కృషి చేయాలన్నారు. వేసవి కాలం కార్మికులకు వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచిస్తూ పంచాయతీల వారిగా మెడికల్ కిట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, ఏపీఓ ఆదినారాయణమ్మ, టెక్నీకల్, ఫీల్డు అసిస్టెంటులు తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ కిట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం



మెడికల్ కిట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

# మీ సేవకుడిగా సమస్యల పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..

**గుడిబండ (తెలుగోడు), మార్చి 12 :**

ప్రజలకు ఎల్లప్పుడూ మీ సేవకుడిగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని జమ్ముల బండ, రాళ్లపల్లి, శంకరగల్లు, కే కాతి, మైనగానపల్లి, హిరేతుర్పి, దాసరపల్లి, కరికెర తదితర గ్రామాల్లో ఆయన గురువారం ఆకస్మికంగా విస్తృతంగా పర్యటించారు. సందర్భంగా ప్రజలతో మమేకమై ప్రజలను ఆప్యాయంగా పలకరించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నేను మీ సేవకుడిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మీకు ఏమి సమస్య వచ్చినా ఫోను గాని మెసేజ్ గాని చేసిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి ఏర్పడితే సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నీటి ఎద్దడి నివారణకు అవసరమైతే బోరు బావులు త్రవ్వించుటకు సైతం అధికారులు చొరవ చూపాలని అన్నారు. అనంతరం కరికెర గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. వీరి వెంట బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ లక్ష్మీ నర్సప్ప, సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



విద్యార్థినిలతో ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు



# గుత్తి కోట ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి చేయాలి

*జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.*

**గుత్తి (తెలుగోడు), మార్చి 12 :**

ఈనెల 14, 15వ తేదీలలో నిర్వహించే గుత్తి కోట ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం గుత్తి కోట ఉత్సవాలు – 2026 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15వ తేదీలైన శనివారం, ఆదివారంలలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వహిస్తుండగా, ఏ ఒక్క చిన్న సమస్య రాకుండా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఉత్సవాల కోసం ఒక్కరోజు మాత్రమే సమయం ఉందని, అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ఫుట్ బాల్ గ్రౌండ్ లో వెన్యూ, స్టాల్స్ రేపటిలోగా సిద్ధం కావాలన్నారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీకి సంబంధించి అప్రోచ్ రోడ్లలో బిటి ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని, గ్రౌండ్ శుభ్రం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, టాయ్ లెట్స్ ఏర్పాటు చేయాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు సూచించారు. స్టాల్స్, పార్కింగ్ వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఏ సమస్య రాకుండా చూసుకోవాలని సూచించారు. విఐపి, జనరల్ పార్కింగ్, శానిటేషన్, జంగిల్ క్లియరెన్స్ జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. స్టేజీ ఏర్పాటు పూర్తి చేయాలని, కల్చరల్ కార్యక్రమాలు సిద్ధం చేయాలన్నారు. ఎగ్జిబిషన్, స్టాల్స్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేపట్టాలని, ఏర్పాట్లు అన్ని సరిగా ఉన్నాయా లేదా ముందుగానే చూసుకోవాలన్నారు. పబ్లిక్ మొబిలైజేషన్ చేపట్టాలని, ఉత్సవాలకు సంబంధించి గ్రామాల్లో టాంటాం వేయించాలని, అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హెరిటేజ్ వాక్ సందర్భంగా ను ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



డిప్యూటీ ఎంపీడీవో శశికళకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలు

# ఎస్సీ కాలనీల్లో సిమెంట్ రోడ్లు వేయండి

*డిప్యూటీ ఎంపీడీవోకు వినతి పత్రం.. ఎమ్మార్పీఎస్ నాయకుడు బాలు*

**యాడికి (తెలుగోడు), మార్చి 12 :**

యాడికి మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగమైన సిసి రోడ్లు కాలువలు ప్రతి గ్రామంలోని ఎస్సీ కాలనీలలో వేయాలని కోరుతూ డిప్యూటీ ఎంపీటీవో శశికళకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలు, నాయకులు వినతిపత్రం అందించారు . ఒక గ్రామానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తే వాటిలో ఎస్సీల వాటా ఐదు లక్షల రూపాయలు ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు కాలువలు వేయాలని కోరారు. యాడికి మండలంలోని అన్ని గ్రామాలలో నీటి సమస్య ఉంది. కొన్ని గ్రామాలలో ఎక్కువగా ఉంది. మరి ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో సమస్య ఉన్న చోటును గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడు మొదలవుతున్న ఎండలు దృష్టిలో పెట్టుకుని మహిళలు ఎండలో పోయి వేరే చోట నుంచి నీళ్లు తెచ్చుకోవడానికి చాలా సమస్య అవుతుంది. నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి తాగునీరు సమస్యలు లేకుండా చేయాలన్నారు. బోరు వేస్తే నీరు పడే చోటు గుర్తించి కొత్త బోర్లు వేసి కొత్త పైప్ లైన్లు వేయాలన్నారు. బోర్ వేసిన నీరు పడని గ్రామాలకు ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేయాలన్నారు. ఈ సమస్యలన్నీ పరిగణలోకి తీసుకొని తక్షణమే పరిష్కరించవలసిందిగా కోరుతూ డిప్యూటీ ఎంపీడీవో శశికళను కోరారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు.మండల అధికార ప్రతినిధి చిటికల చిరంజీవి. శంకర్.విశ్వనాథ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఏదైనా సాధ్యం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), మార్చి 12**


విద్యతోనే ఏదైనా సాధ్యమవుతుందని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ శ్రీమతి డాక్టర్ ఎస్ నిర్మలమురళి తెలిపారు. హెచ్ ఎల్ సి కాలనీలోని పుల్లలరేవు ఆదినారాయణ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ఉన్న 38 మంది విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్య విలువలు తెలుసుకొని విద్యలో రాణించాలన్నారు. విద్య మన చెంత ఉన్నప్పుడే సమాజంలో మనకంటూ గుర్తింపు ఉంటుందని విద్యార్థులకు వివరించారు. మనం ఎంత పేదరికంలో ఉన్న విద్యను సాధించగలిగితే ఎంతోమంది పేదలకు అండగా నిలవడానికి విద్య సహాయపడుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచి తల్లిదండ్రులను గౌరవించి సమాజంలో జరుగుతున్న అంశాలను తెలుసుకొని వాటికి అనుగుణంగా మసలుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. లక్ష్య సాధనలో ఎటువంటి కష్టనష్టాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా పోరాడి గెలవాలన్నారు.

# స్పీడ్‌గా ఎన్టీఆర్ డ్రాగన్ షూటింగ్

ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఇటీవల జోర్డాన్‌లో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ఇప్పుడు తదుపరి యాక్షన్ వేట కోసం సిద్ధమైంది. జోర్డాన్ షెడ్యూల్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించాడు ప్రశాంత్ నీల్. ఇక ఇప్పుడు నెక్ట్స్ షెడ్యూల్‌లో కూడా భారీ యాక్షన్ ఉండబోతుందని తెలుస్తోంది. కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకోసం నగర శివార్లలోని ఒక ప్రముఖ స్టూడియోలో మూడు భారీ సెట్లను నిర్మించారట. ఇందులో విలన్ ఇంటికి సంబంధించిన సెట్ కూడా ఉందట. దాదాపు నెల రోజులకు పైగా సాగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. ఇక ఇక్కడ షూటింగ్ పూర్తయిన వెంటనే, చిత్ర యూనిట్ తదుపరి షెడ్యూల్ కోసం శ్రీలంక వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్కడ కూడా యాక్షనే ఉంటుందని టాక్. మొత్తంగా చూసుకుంటే.. డ్రాగన్ యాక్షన్ షెడ్యూల్సే ఎక్కువగా ఉన్నాయి. ఈ లెక్కన ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ యాక్షన్ డోస్ ఇవ్వబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ మరియు మలయాళ నటుడు టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. 'కె.జి.ఎఫ్', 'సలార్' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో.. డ్రాగన్ పై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి.




# డిఫరెంట్‌గా దీవానా మూవీ టీజర్



టాలీవుడ్ యువ నటుడు హర్షిత్ రెడ్డి హీరోగా, స్నేహ మణిమేగలై హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దీవాన'. ఈ చిత్ర టీజర్‌ను నేడు విడుదల చేశారు మేకర్స్. టీజర్ ఆరంభం నుంచి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ఒక యువకుడు ప్రేమలో పడి, ఆ ప్రేమ కోసం ఏ స్థాయికైనా వెళ్లే 'దీవాన' గా ఎలా మారాడనేది ఈ చిత్ర ప్రధానాంశం. ముఖ్యంగా ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు' మరియు 'అది నీ ప్రాణం పీక్క తినకపోతే నన్ను అడుగురా' వంటి డైలాగులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ అర్బన్ నేపథ్యంలో సాగే ఈ స్వచ్ఛమైన మరియు ఇంటెన్స్ లవ్ స్టోరీలో హర్షిత్ రెడ్డి తన నటనతో మరియు డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నాడు.ఈ సినిమాకు శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహించగా.. అర్హా మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్స్‌లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 14న ఈ చిత్రం రాబోతుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ మూవీని డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది.

# ఉస్తాద్ ప్రచారంలో బిజీగా హరీష్ శంకర్

ప్రస్తుతం హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 19న భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. దీనిప్రచారంలో భాగంగా దర్శకుడు వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా ప్రీలుక్ పోస్టర్ విడుదలైనప్పుడు వచ్చిన రూమర్స్‌పై స్పందించారు. ప్రీలుక్ పోస్టర్‌లో హీరో వెనక నుంచి తీసిన ఫొటో ఉండటంతో అందులో ఉన్నది పవన్ కల్యాణ్ కాదు, హరీశ్ శంకరే స్వయంగా డూప్‌గా నటించారనే వార్తలు వైరల్ అయ్యాయి. టీజర్ విడుదలైన తర్వాత కూడా కొందరు ప్రేక్షకులు ఆయనే డూప్‌గా నటించారని అన్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. తాను పవన్ కల్యాణ్‌కు ఎప్పుడూ డూప్‌గా నటించలేదని స్పష్టం చేశారు. ఆ రూమర్లు చూసి తాను బాధ పడలేదని, పవన్‌తో తనను పోల్చడం, తాను ఒక స్టార్ హీరోలా కనిపిస్తున్నానని జనం అనుకోవడం తనకు సంతోషాన్నిచ్చిందని సరదాగా అన్నారు.

చిత్ర పరిశ్రమలో బాడీ డూప్‌ను ఎందుకు ఉపయోగిస్తారనే విషయంపై కూడా హరీశ్ శంకర్ వివరణ ఇచ్చారు. షూటింగ్ సమయంలో హీరోలకు చిన్న గాయం తగిలినా షూటింగ్ షెడ్యూల్స్ మొత్తం అస్తవ్యస్తమవుతాయని, దీనివల్ల నిర్మాతలకు కోట్ల రూపాయల నష్టం వస్తుందని ఆయన తెలిపారు. అందుకే హీరోల భద్రతను దృష్టిలోఉంచుకుని, రిస్క్ ఎక్కువగా ఉండే సన్నివేశాల్లోనే డూప్స్‌ను వాడతారని ఆయన వివరించారు.



# ధురంధర్-2 నుంచి ఆరి ఆరి పాట విడుదల



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కలయికలో తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రేజీ సీక్వెల్‌కు సంబంధించి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'ఆరి ఆరి' సాంగ్‌ను చిత్రబృందంగురువారం విడుదల చేసింది. 2003 నాటి పాపులర్ బాంబే రాకర్స్ ఫాటను శాశ్వత్ సచ్‌దేవ్ ఆధునిక బీట్స్‌తో రీమిక్స్ చేయగా, రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ పాట విజువల్స్ అదరగొడుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ 310 మిలియన్లకు పైగా వ్యూస్‌తో రికార్డులు సృష్టించగా, తాజాగా విడుదలైన ఈ సాంగ్ సినిమాపై అంచనాలను మరింత రెట్టింపు చేసింది.దాదాపు రూ.400 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందిన ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ జస్కిరాత్ సింగ్ రంగీ మరియు హమ్జా అనే రెండు విభిన్న పాత్రల్లో ద్విపాత్రాభినయం చేయబోతున్నాడు. అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్ మాధవన్ వంటి అగ్ర నటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం భారత గూఢచారి వ్యవస్థ చుట్టూ సాగే హై-వోల్టేజ్ డ్రామాగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ఉగాది, ఈద్ పండుగల సందర్భంగా మార్చి 19, 2026న హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇక మార్చి 18 సాయంత్రం నుంచే భారీ ఎత్తున పెయిడ్ ప్రివ్యూలు ప్రదర్శించనుండగా, అడ్వాన్స్ బుకింగ్స్‌లో ఇప్పటికే ఈ చిత్రం 'స్త్రీ 2' రికార్డులను అధిగమించి ఆల్-టైమ్ రికార్డ్ దిశగా దూసుకుపోతోంది.

# అక్షయ్ కుమార్ భూత్ బంగ్లా టీజర్ విడుదల



బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ హారర్-కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా'. సుమారు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'భూల్ భులైయా' వంటి క్లాసిక్ సినిమాను గుర్తు చేస్తూ, భయం మరియు నవ్వుల మేళవింపుతో ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మంగళపూర్ అనే గ్రామంలోని 'వధుసురుడు' అనే మిస్టరీ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని టీజర్ ద్వారా చిత్ర బృందం స్పష్టం చేసింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్‌తో పాటు టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, వామిఖ గబ్బి, మిథిలా పాల్కర్ వంటి భారీ తారాగణం నటిస్తుండగా, ప్రీతమ్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్‌గా విడుదల కాబోతుంది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.